# ఈవీఎం గోదామును తనిఖీచేసిన కలెక్టర్

16లో...




వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 07, సెప్టెంబర్, 2022 | 16 పేజీలు


# ప్రాణాలు తీస్తున్నా పట్టదా?



## ఎంజీఎంలో ఆగని మరణ మృదంగం



### వైద్యుల నిర్లక్ష్యానికి బాలుడు బలి

### చేయి విరిగి వస్తే ప్రాణాలే తీశారు

### బాలుడిని పొట్టనబెట్టుకొని 5 గంటల హైడ్రామా

**ఎంజిఎం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

చేయివిరిగి శస్త్రచికిత్సకు వచ్చిన పాపానికి ఎంజిఎం వైద్యులు నిర్లక్ష్యంతో ఓ బాలుడి ప్రాణాలను బలిగొన్నారు. నిర్లక్ష్యపురోగంతో రోగుల ప్రాణాలు తీయడం ఈ ఆసుపత్రికి కొత్తేమీ కానప్పటికీ ముక్కుపచ్చలారని చిన్నారిని పొట్టనబెట్టుకోవడం అందరినీ కలిచివేసింది. డోసుకుమించి మత్తుమందును ఇచ్చిన వైద్యులు ప్రాణాలు పోయాక 5 గంటలపాటు వైద్యం పేరుతో హైడ్రామా సృష్టించటం ఎంజిఎం వైద్యులకే చెల్లింది. సంఘటన జరిగినప్పుడు నిప్పులమీద నీళ్లు చల్లినట్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం ఎంజిఎంలో నిర్లక్ష్య ధోరణిపై దృష్టి సారించకపోవడంతో పేదల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి.

### లింగయ్యతండాలో విషాదఛాయలు

**చెన్నారావుపేట, ప్రభాతవార్త**

తోటి చిన్నారులతో అల్లారు ముద్దుగా ఉండే ఓ చిన్నారి బాలుడు చికిత్స కోసం ఆసుపత్రికి వెళితే ఏకంగా ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటన మంగళవారం నెలకొంది. చావు బతుకుల మధ్య ఉన్న వారిని రక్షించాల్సిన ఎంజిఎం వైద్యులు చికిత్స పేరుతో తన కొడుకును పొట్టన పెట్టుకున్నారంటూ కుటుంబ సభ్యులు, బంధువులు అర్తనాదాలు ధర్నాలు రాస్తారోకోలు కొనసాగించారు.బంధువులు కుటుంబ సభ్యుల

2 లో..

# నిలకడగా విద్యార్థినుల ఆరోగ్యం

- హాస్టల్ ఘటనపై అధికారుల విచారణ
- వార్డెన్‌పై సస్పెన్షన్ వేటు
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ గోపి
- ఔట్ సోర్సింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్‌ను విధుల నుండి తొలగింపు

2 లో..





**ఐనవోలు,వర్ధన్నపేట,సెప్టెంబర్06,ప్రభాతవార్త:**

వర్ధన్నపేట మండల కేంద్రంలోని గిరిజన బాలికల హాస్టల్ భోజనంలో బల్లి పడి పుడ్ పాయిజన్‌తో దాదాపు 33మంది విద్యార్ధినిలు కడుపు నొప్పితో తీవ్ర అస్వస్తతకు గురైన విషయం తెలిసిందే.ఈ సంఘటనపై మంగళవారం జిల్లా కలెక్టర్ గోపి,గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ స్పందించి సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ చేపట్టారు.విచారణకు వచ్చిన డిటిడివో జహిరోద్దీన్ ముందు బాలికల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ జ్యోతితో పాటు వంట నిర్వాహకులు ఇద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది,కాంట్రాక్టర్ ఐలయ్యను విధుల నుండి తొలగిస్తూ ఇంచార్జీ వార్డెన్‌గా స్వరూపను నియమిస్తూజిల్లా కలెక్టర్ గోపి ఉత్తర్వులు జారీ చేశారు.

# అవమానం భరించలేక కొడుకు, తల్లి ఆత్మహత్యాయత్నం

### కుమారుడు మృతి.. తల్లిపరిస్థితి విషమం





**జనగామ రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

కులపెద్దలు ఇచ్చిన తీర్పుతో అవమానం భరించలేక ప్రేమించి పెళ్లిచేసుకున్న యువకుడు, అతని తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈసంఘటనలో యువకుడు మృతిచెందగా తల్లి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన జనగామ జిల్లా పెద్దపహాడ్ గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. సంఘటన సంబంధించిన వివరాలు బాధితులు, గ్రామస్థులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. 16లో...

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పూర్తి చేయాలి



**మహబూబాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, ఏటిగడ్డ తండ ప్రాంతంలోని మున్నేరు వాగు ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి 16లో...

# నాటిన ప్రతి మొక్కా బతికేట్టు చూడాలి

16లో..

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



# ప్రాణాలు తీస్తున్నా పట్టదా ?



(మొదటి పేజీ తరువాయి..)

వివరాల్లోకి వెళితే సెప్టెంబర్ 4న భూక్య విహాన్ పాఠశాలలో ఆడుతుండగా కుడి చేయి విరగగా చికిత్స నిమిత్తం రాత్రి సుమారు 10 గంటలకు ఎంజీఎం ఆస్పత్రిలో చేర్చారు. 6న ఉదయం విరిగిన చేతికి ఆపరేషన్ చేయాలని ఆర్థో శ్రస్త్ర చికిత్స నిమిత్తం బాలునికి అనస్థీషియాను సంబంధిత డాక్టర్ పర్యవేక్షణలో ఇంజక్షన్ ఇవ్వడం జరిగింది. కానీ ఆ ఇంజక్షన్ డోస్ ఎక్కువ మోతాదు ఇవ్వడంతో బాలుడు ఉదయాన్నే చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. పైగా ఉదయం సుమారు 10 గంటలకు చనిపోయిన బాలుడికి ఆక్సీజన్, సెలైన్ బాటిల్, ఈసీజీ వంటి చికిత్సలతో సినిమాల్లో మాదిరిగా ఎంజీఎం డాక్టర్లు హైడ్రామా సన్నివేశాలను చూశామని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. చేయి విరిగిన బాలుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరిస్తే డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలుని బలిగొన్నారని బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంజీఎం ఆస్పత్రి సూపరిండెంటెండ్ చంద్రశేఖర్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడమేకాక డాక్టర్లు చేసిన చికిత్స వివరాల గురించి బంధువులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాటవేస్తూ వైద్యుల నిర్లక్ష్యం వెలుగులోకి రాకుండా దాచే ప్రయత్నం తీవ్ర విమర్శలకు తావిచ్చింది సరైన చికిత్స వివరాలను తెలుపలేక చివరకు సాయంత్రం దాదాపు మూడు గంటలకు బాలుడికి అమర్చిన వైద్య పరికరాలను తొలగించి బాలుడు మృతి చెందాడని నిర్ధారించగా బాలుని బంధువుల ఆందోళనకు దిగారు. వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్ జోక్యంతో మరణించిన బాలుని బంధువులను ఓదార్చి బాధ్యులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాదితులు తమ ఆందోళన విరమించారు.

అదలా ఉండగా వరంగల్ జిల్లా ఎంజీఎం ఆస్పుత్రిలో మందుల కొరత, సదుపాయాల విషయంలో సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో పాటు, ఎంజీఎం ఆస్పత్రిలోఎన్ని సంఘటనలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని, పేదలు ప్రైవేటు ఆస్పత్రులలో చికిత్స చేయించుకోలేకే ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయించి ప్రభుత్వ వైద్యాధికారులే ప్రాణం పోసి దేవుళ్లుగా భావించిన పేదవారికి ఎటువంటి న్యాయం జరగడంలేదని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గతంలో జరిగిన సంఘటనలకు సూపరింటెండెంట్‌ను బాధ్యున్ని చేసి ఆయనను తొలగించి ఆ స్థానంలో రాజకీయ నాయకుల అండదండలతో ఉన్నతాధికారుల బదిలీలు జరిగాయని తీవ్ర ఆరోపణలు వచ్చినప్పటికీ ప్రజా ప్రతినిధుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ వైద్యాధికారులు ప్రైవేటు క్లినిక్‌లు నిర్వహించవద్దనే నిబంధనలను తుంగలతో తొక్కి వారి ఇష్టానుసారం వ్యవహరిస్తూ పేదల పట్ల నిర్లక్ష్య ధోరణితో వారి మరణాలకు పరోక్షంగా కారణం అవుతున్నారని ఆరోపణలున్నాయి . ఇప్పటికైనా ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్పందించి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని ప్రక్షాళన చేసి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# లింగయ్యతండాలో విషాదఛాయలు

(మొదటి పేజీ తరువాయి..)

వివరాల మేరకు చెన్నారావుపేట మండలం పుల్లయ్యబోడుతండా గ్రామ పరిధిలోని లింగ్యతండాకు చెందిన భూక్య లలిత శివరాం దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు. కుమారుడు విహాన్(8) చెన్నారావుపేటలోని ప్రైవేటు పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. వసతి గృహంలో ప్రమాధవశాత్తు ఈ నెల 4 సాయంత్రం క్రిందపడి కుడి చేయి విరగగా వెంటనే నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శస్త్ర చికిత్స చేసి మెరుగైన వైద్యం అందించాలని వారి సూచన మేరకు చిన్నారి బాలుడిని వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారు. ఇందులో భాగంగా ఆపరేషన్‌కు ముందు అనస్తాషియా వైద్యులు బాలుడికి మత్తు మందు ఇవ్వగా ఈ లోపే మందు వికటించి ప్రాణాలు కోల్పోయాడు.

అల్లారు ముద్దుగా చూసుకునే కొడుకు ఇలా ప్రాణాలు కోల్పోవడాన్ని వారు జీర్ణించుకోలేక పోయారు. బాలుడి మృతదేహాన్ని ఎత్తుకొని గుండెలు పలిగేలా రోదించారు. కాగా చిన్నారి బాలుడి మృతితో లింగయ్య తండాలో విషాద చాయలు అలుముకున్నాయి.

# అవమానం భరించలేక కొడుకు, తల్లి ఆత్మహత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి..)

జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికిచెందిన దండుసాయికుమార్(24) ఇదే మండలం గోపరాజుపల్లికి చెందిన పురుమ భాగ్య ప్రేమించుకున్నారు. ఇద్దరిదీ ఒకే సామాజిక వర్గం. కాగా, పెద్దలు పెళ్లికి నిరాకరించడంతో ఇంట్లోనుంచి వెళ్లిపోయి మే 13వ తేదీన వివాహం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం భువనగిరి పట్టణంలో అన్యోన్యంగా ఉంటునా న్నరని, ఈ క్రమంలో పెద్దలు వీరిపాలిట శాపంగా మారారని తెలిపారు. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో తల్లిదండ్రులు కులపెద్దలు ఘనంగా వివాహం చేస్తామని గ్రామానికి పిలిపించగా వారి మాటలు నమ్మిన ప్రేమికులుసాయికుమార్, భాగ్యలు గ్రామానికి వచ్చారు. ఇక్కడే కథ మొదలైంది... కులపెద్దలు భాగ్యపేరిట షూరిటీ కోసం వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని తీర్మానించారని తెలిపారు.. ఇందుకు సాయికుమార్ కుటుంబ సభ్యులుకూడా అంగీకరించారు. ఆ తరువాత కులపెద్దల సమక్షంలో గ్రాండ్గా వివాహం చేయాలని నిర్ణయించారని, కానీ పురుమ భాగ్య తల్లిదండ్రులు, గ్రామస్థులు భాగ్యకు మరో వివాహం చేయాలని నిర్ణయించి ఆమెను సాయికుమార్ వద్దకు పంపించడానికి నిరాకరించినట్లు తెలిపారు. దీంతో నాలుగు నెలలుగా సాయికుమార్ భృాగ్యలు వేర్వేరుగా ఉంటున్నట్లు, ఈక్రమంలో నాలుగు రోజుల క్రితం భాగ్య సాయికుమార్‌కు ఫోన్‌చేసి పెద్దలు తనకు మరోపెళ్లిచేయాలని చూస్తున్నారి చెప్పినట్లు తెలిపారు. దీంతోసాయికుమార్ మూడురోజుల క్రితం జనగామ పోలీసులను ఆశ్రయించి తన భార్యకు మరోపెళ్లి చేయాలని కులపెద్దలు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదుచేశారన్నారు. పోలీసులు వారిని పిలిపించి విచారించనున్న క్రమంలోనే కులపెద్దలు పెట్టిన పంచాయతీ చిచ్చు సాయికుమార్, అతని తల్లి అక్కమ్మలను తీవ్రంగా కలచివేసేలా చేసిందని, విధిలేని పరిస్థితిలో సాయికుమార్ తల్లి అక్కమ్మ ముందుగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా తరువాత సాయికుమార్ కూడా పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వారిద్దరిని స్థానికులు ఆస్పత్రికి తరలించగా సాయికుమార్ చికిత్స పొందుతూ మృతిచెందగా అతని తల్లి పరిస్థితి విషమంగా మారిందన్నారు. కులపెద్దలు తమకు తప్పుడు సమాచారం ఇచ్చి వివాహం చేస్తామని ఇంటికి పిలిపించి తనభర్తను ఇబ్బందులకు గురిచేయగా పురుగుల మందు తాగాడని భాగ్య విలపిస్తు ఆరోపించింది.

# నిలకడగా విద్యార్థినుల ఆరోగ్యం

మొదటి పేజీ తరువాయి..)

వరంగల్ సీనియర్ సివిల్ జడ్జీ ఉపేందర్‌రావు వసతి గృహన్ని తనిఖీ చేసి సిబ్బందిని మందలించారు.ఇదిలా ఉండగా సస్పెన్షన్‌కు గురైన వార్డెన్ జ్యోతిని హాస్టల్ నుండి వెళ్ళొద్దంటూ విద్యార్థినిలు చుట్టు ముట్టి కన్నీటి పర్యంతమై హాస్టల్ గేటు వద్ద ధర్నాకు దిగారు.తమ వార్డెన్‌ను సస్పెండ్ చెయ్యొద్దంటూ నినాదాలు చేశారు.మీరు లేని హాస్టల్‌లో ఉండలేమని మీతో పాటు మేము కూడా వస్తామని కన్నీళ్ళు పెట్టుకున్నారు.అవసరమైతే ఈ విషయంపై తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను సంప్రదిస్తామని విద్యార్థినిలు తెలిపారు.మరికొంత మంది విద్యార్థినిల తల్లిదండ్రులు హాస్టల్ నుండి ఇంటికి తీసుకెళ్లారు.ఎంజీఎం ఆసుప త్రిలో 13 మంది విద్యార్థినులకు ప్రత్యేక వార్డులో చికిత్స అందిస్తున్నామని ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్దితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఇందుకు గల కారణాల గురించి రిపోర్ట్ లు వచ్చాక వెల్లడిస్తామని వైద్యులు చెప్పారు.తమ పిల్లల ఆరోగ్యం మెరుగు పడడంతో తల్లిద ండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

**ఈ ఘటనపై స్పందించిన శిశుసంక్షేమశాఖ మంత్రి....**

గిరిజన బాలికల హాస్టల్ పుడ్ పాయిజన్ ఘటనపై మంత్రి సత్యవతి రాథోడ్ స్పందించి సంబంధిత అధికారులతో విచారణ జరిపించి విద్యార్థులకు



భోజనం అందించే క్రమంలో నిర్లక్ష్యం వహించిన వార్డెన్ జ్యోతి, సిబ్బందిని, కాంట్రాక్టర్‌ను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురుకులంలోని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేదిలేదని అధికారులను హెచ్చరించారు. నిరంతం గురుకులల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.అస్వస్తకు గురైన విద్యార్థులయోగక్షేమలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.విద్యార్థినులకు ప్రత్యేక వైద్య చికిత్స అందించాలని అవసరమైతే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు.తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెందవద్దని విద్యార్థినులు క్షేమంగా ఉన్నారని వారికి నిరంతరం వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.









## అధికారంలోకి రాగానే
# రూ.500లకే వంటగ్యాస్

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలోకి తెస్తామని, వంటగ్యాస్ సిలిండర్ ధరను 500 రూపాయలకు తగ్గిస్తామని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ పేర్కొన్నారు. ఇందుకోసం కాంగ్రెస్ అధిష్టానం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7వ తేదీ నుండి కాంగ్రెస్ అగ్రనేత రాహూల్‌గాంధీ చేపట్టబోయే భారత్‌జోడో పాదయాత్రకు మద్ధతుగా ఈనెల 8వ తేదీన తాను ఖమ్మం నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు జావేద్ తెలిపారు. రాహూల్‌గాంధీ చేపట్టబోయే పాదయాత్రతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్ట నున్నారని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని నిత్యవసర ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేవని నేటి పాలకులు వాటిని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈ ఎనిమిదేళ్ల కాలంలో కేసీఆర్ తన ఆస్తులను పెంచుకోవడానికి, మోడీ తన దోస్తులకు దోచిపెట్టడానికి పనిచేశారన్నారు. కార్పొరేట్ సంస్థల ఆస్తులు గతంలో కంటే బిజేపి ప్రభుత్వం హయాంలో భారీగా పెరిగాయన్నారు. ఇద్దరూ కలిసి ప్రజలకు గుదిబండలా మారారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారని ఇంతవరకు ఎన్ని నోటిఫికేషన్లు విడుదల చేశారో ప్రజలు చూస్తున్నారన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చేది పోయి రెండుకోట్ల ఉద్యోగాలు తీసేసే పనిచేస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులన్నీ కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా దోచిపెడుతున్నారని ఆరోపించారు. బిజెపి అధికారం చేజిక్కించుకోవడానికి మతాల పేరుతో కులాల పేరుతో విధ్వంసం సృష్టిస్తుందని మండపడ్డారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నగర కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 8న పాదయాత్ర రఘునాథపాలెం మండలం మూలగూడెం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం మండల ముఖ్యనాయకులు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యధిక మంది కార్యకర్తలతో నాయకులతో కలిసి పాదయాత్రను విజయవంతం చేస్తామని అన్నారు. కార్పొరేటర్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతిచంద్రం, ముస్తఫా, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దామస్వరూప, కిలారు అనిల్, ఏలూరి రవి, బండి మాధవరావు, గడ్డికొప్పుల ఆనందరావు, బాలాజీ, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, ఓబిసి సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రెంటాల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

*కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని చెక్ డ్యాం వద్ద 2016లో ఫిబ్రవరి 25న రాత్రి సమయంలో చెక్‌డ్యాం వద్ద కడప జిల్లాకు చెందిన భజంతోల్ల గుర్రప్పను వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే అనుమానంతో ఎర్రవోల్ల హూస్సేన్ షా(35) కర్రతో తలపై బలంగా కొట్టినట్లు తెలిపారు. దీంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు అప్పటి సిఐ సదన్ కుమార్ కేసు నమోదు చేశారు. ఈమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సెషన్ కోర్టు జడ్జి కేసు పుర్వపరాలను విచారించి వాదోపవాదనలు విన్న తర్వాత ఎర్రవోల్ల హూస్సేన్ షాకు జీవిత ఖైదు శిక్షను విధించినట్లు తెలిపారు. ఈకేసులో నిందితుడికి శిక్షపడే విధంగా సమర్ధవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి.శివరాం, ఎ.రాములు, ఇట్టి కేసులో ఎన్‌బిడబ్ల్యు వారంట్‌గా ఉన్న నేరస్థుడిని పట్టుకొని కోర్టులో ప్రవేశపెట్టి అండర్ ట్రయల్ ప్రిసినర్‌గా, ట్రయల్ నడిపించడానికి మరియు ట్రయల్‌ను సమర్ధవంతంగా నిర్వహించి శిక్ష పడటానికి కృషి చేసి కాటారం డిఎస్‌పి బోనాల కిషన్, సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, దాసరి సుధాకర్, కోర్టు డ్యూటీ అధికారి ఏఎస్ఐ వెంకన్నలను జిల్లా ఎస్‌పి జె.సురేందర్ రెడ్డి అభినందించారు.

## నేటితరం విద్యార్థులు ప్రజాకవి కాళోజి సాహిత్యం చదవాలి

### - టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాసులు

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



సమాజంలో నేటితరం విద్యార్థులు ప్రజాకవి కాళోజి నారాయణరావు సాహిత్యం చదివి తమ రచనల ద్వారా సమాజంలోని అన్యాయాన్ని ఎదిరించాలని టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాళోజి వాకర్స్ దశాబ్ధ ఉత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకన్న, సోమ విష్ణువర్ధన్, ఆరుద్ర పరమాత్మ చారి, అధ్యాపకులు బుర్రా గోవర్ధన్, వెంకన్న, పట్టాభి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*తొర్రూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*




దేశవ్యాప్తంగా భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కోట్లాది మంది భవన మరియు నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం మండలంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ప్రధమ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం దగ్గర నిల్వ ఉన్నాయని కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా ఉండడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, వీరన్న, వెంకన్న, బానోత్ బాలు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని కుమారుడు ఆత్మహత్య

*డోర్నకల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



కుటుంబ కలహాల కారణంగా తల్లి మందలించిందని కుమారుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలోని చిలుకోయిలపాడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పోతుగంటి మహేష్ (21) రోజువారిగా గ్రామంలోని కూరగాయల వ్యాపారం చేస్తున్న క్రమంలో మంగళవారం కూడా తల్లి మృతుడు మహేష్‌ను కూరగాయలు అమ్మడం కోసం దుకాణం వద్దకు పంపగా అదే సమయంలో మరో వ్యక్తికి అప్పు మహేష్ ఒక వ్యక్తి ద్వారా ఇప్పించారని, అప్పు ఇచ్చిన వ్యక్తి మహేష్‌ను అడుగుతున్న క్రమంలో ఇంతలోనే కూరగాయల దుకాణం వద్దకు వచ్చిన తల్లి మహేష్‌ను మందలించింది. దీంతో మనస్థాపానికి చెందిన మహేష్ ఇంటికెళ్లి ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై రవికుమార్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### - బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం

*మరిపెడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*




వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అంతరాష్ట్ర దొంగలను పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారని తొర్రూరు డిఎస్పీ రఘు తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో దొంగతనానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెలలో మున్సిపాలిటీ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన చోరీపై సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా దొంగతనానికి సంబంధించిన నిందితుల కోసం వాహనాలు తనిఖీ చేస్తుండగా కార్గిల్ సెంటర్ వద్ద నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించగా వారు పరారీలో ఉండగా చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా, కేశపల్లి మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన లింగయ్య, అదేజిల్లా నకిరేకల్ మండలం, పందెలగూడెం గ్రామానికి చెందిన శంకరాచారిని అరెస్టు చేశారు. వారి నుండి ఒక లక్ష డెబ్బైవేల రూపాయల సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సాగర్, ఎస్సై పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ శాఖలలో గిరిజనులకు రిజర్వేషన్లు అమలు చేయాలని, అదేవిధంగా రాజ్యాంగబద్ధమైన హక్కులను పదిశాతం అమలుచేయాలని, అర్హులైన గిరిజనులకు గిరిజన బంధు పథకాన్ని అమలుచేయాలని డిమాండు చేశారు. ఈ నెల 9న హైద్రాబాద్‌లోని వనస్థలిపురం ధనుంజయ గార్డెన్‌లో జరిగే సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బదావత్ రాంబాబు, బానోత్ గణేష్ నాయక్, జర్పుల బాలు నాయక్, మాలోత్ సురేష్, బానోత్ రెడ్యా, భిక్షం, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## గంజాయి స్మగ్లర్ అరెస్ట్

*పాలకుర్తి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:*

మండలంలోని వావిలాల గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో గంజాయి రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో వాహనాలు తనిఖిలు నిర్వహించారు. ఈ క్రమంలో వెలుతురు విక్రమ్ అనే వ్యక్తిని తనిఖీ చేయగా ఆయన దగ్గరనుంచి 500గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగింది. స్థానిక తహసీల్దార్ పాల్‌సింగ్ పంచనామా నిర్వహించి అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ గంజాయి అమ్మకందారులు కొనుగోలు దారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే గంజాయిని రూపుమాపాలని, ఎవ్వరూ గంజాయి తాగినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య

*మల్హర్‌రావు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన మద్దూరి మహేష్ యాదవ్(30) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రుద్రారం గ్రామంలో చోటుచేసుకుంది. కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, ఎస్ఐ-2 ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు మనో వేదనకు గురై సోమవారం మధ్యాహ్నం తన ఇంట్లో పురుగుల మందు తాగగ గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మహదేవపూర్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించడంతో పరీక్షించిన అక్కడి వైద్యులు అప్పటికే మహేష్ మృతి చెందినట్లుగా తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డెంగ్యూతో వివాహిత మృతి

*కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



మండలంలోని శంకరాంపల్లి గ్రామానికి చెందిన పోత స్వాతి(26) అనే వివాహిత డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. గత కొన్ని రోజులుగా ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స చేపించినప్పటికీ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతి చెందింది. స్వాతి మృతితో శంకరాంపల్లి గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## పత్తిపంటను పరిశీలించిన డీఏఓ

### కాంప్లెక్స్ ఎరువులను వేయరాదు

### పేను బంకకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

*ములుగు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని పత్తిపల్లి, కొడిశలకుంట, చిన్నగుంటూరుపల్లి గ్రామాలలో మండల వ్యవసాయాధికారి ఎం. సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ మంగళవారం పత్తిపంటను పరిశీలించారు. ప్రస్తుతం పత్తిపంట పూత దశలో ఉన్నందున యూరియా, పొటాష్ ఎరువులను వాడుకోవలెనని, కాంప్లెక్స్ ఎరువులను వేయకూడదని రైతులకు తెలిపారు. ఈ సమయంలో కాంప్లెక్స్ ఎరువులను వేయడం వలన ఎలాంటి ఉపయోగం ఉండదని ఆయన పేర్కొన్నారు. పత్తిపంటను పేను బంక ఆశిస్తుందని నివారణకు మోనోక్రోటోఫాస్ 2 మి.లీ లేదా ఇమిడాక్లోఫిడ్ 100 ఎంఎల్ లేదా ఫ్లోమికామిడ్ 80 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఆయన సూచించారు. ఈ సమయంలో మండల వ్యవసాయాధికారి ఎం. సంతోష్, వ్యవసాయ విస్తరణాధికారి బి. రవికుమార్, సొల్లేటి జ్యోతి, గొల్లపల్లి రాగిణి, రైతులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# సబ్సిడీ రుణాల్లేవ్...గృహ రుణాల్లేవ్!

### హామీలకే పరిమితమైన పథకాలు!

**పరకాల-ప్రభాతవార్త**



వివిధ పథకాల కింద సబ్సిడీ రుణాలు అందిస్తామని చేబితే పలువురు దరఖాస్తులు చేసుకున్నారు.అలాగే సొంత జాగా ఉంటే రూ.3లక్షల గృహ నిర్మాణానికి అందిస్తామని హామీ ఇచ్చారు.నాలుగేళ్ల క్రితం సబ్సిడీ రుణా కోసం బీసీ కార్పొరేషన్‌లో 5,44,520 మంది, ఎస్టీ కార్పొరేషన్‌లో 97,158 మంది,బిర్స ఫెడరేషన్ కింద 2,77,511 మంది,మైనార్టీ కార్పొరేషన్‌లో 1,05,211 మంది దరఖాస్తులు చేసుకున్నారు.సొంత జాగా ఉండి అద్దె ఇళ్లలో ఉంటున్న అర్హులకు రూ.5లక్షలు ఇచ్చి గృహాలు నిర్మించుకోవాలని,ఎన్నికల సమయంలో మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చి రూ.3 లక్షలకు కుదించి అర్హులకు అందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.ఏండ్లు గడుస్తున్న హామీ హామీలు కార్యరూపం దాల్చడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఒక్క పరకాల మండలానికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 125 మంది అబ్దిదారులకు రణాలు అందించాలని నిర్దేశించారు.అయితే కేవలం 70 మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు.ఒక్కొక్క దరఖాస్తుడు మూడు సెట్ల చొప్పున అప్లికేషన్లు నింపి స్థానిక పురపాలక సంఘంలో అందజేశారు.అయినా ఏండ్లు గడుస్తున్న వాస్తవ పరిస్థితులకు పొంతన కుదరకపోవడంతో అర్హులు నిరాశ నిస్పృహలకు గురి అవుతున్నారు.దినసరి కూలీ చేసుకుంటూ జీవనం గడిపేవారు అద్దె చెల్లించే పరిస్థితులను కోల్పోతున్నారు.తమకున్న కాస్త జాగాలో ఇల్లు కట్టుకుంటే ఒక రోజు తిని,మరో రోజు ఉపవాసం ఉన్నా పర్వాలేదనే భరోసాను వ్యక్తం చేస్తున్నారు.ఇల్లు లేని వారికి రెండు పడకల ఇల్లు వస్తుందని ఆశపడితే ఒంటె పెదవులకు నక్క ఆశపడినట్లుగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాబోయే ముందస్తు ఎన్నికలకు ముందే సబ్సిడీ రణాలు,సొంత జాగా ఉన్న వారికి గృహాలు నిర్మించుకోవడానికి రూ.3 లక్షల అందించాలని పలుఁరు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాత,శిథిలమైన ఇల్లు కూలి నివాసయోగ్యంగా లేవని రూ.3 లక్షలు అందిస్తే ఇల్లు కట్టుకుంటామంటున్నారు.వయో పరిమితి దాటిన నిరుద్యోగ విద్యావంతులకు సబ్సిడీ రణాలు అందిస్తే జీవనోపాధి పొందుతామని అంటున్నారు.



## రామాలయాన్ని సందర్శించిన డిఎస్పీ

**గంగారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్లగూడెంలో ఉన్న కోదండరామాలయాన్ని మహబూబాబాద్ డిఎస్పీ సదయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాములవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన డిఎస్పీని ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో యువత మంచి మార్గంలో పయనించాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఆలయ పూజారి కాసుల కృష్ణమాచార్యులు డిఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేసారు. డిఎస్పీ వెంట గూడూరు సిఐ యాసిన్, కొత్తగూడ, గంగారం ఎస్ఐలు నగేష్, ఉపేందర్, సర్పంచ్ సుగుణలక్ష్మయ్య, కమిటి ప్రతినిధులు సైప సురేష్, రవి, రాంచందర్, శ్రీకాంత్, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాతృతండాలో పోషకాహార దినోత్సవం

**కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



మండలంలోని మాతృతండా గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలలో భాగంగా మంగళవారం పోషకదినం నిర్వహించారు. ఆ తండా ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సపావట్ అమ్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించాలని, సమతుల ఆహారం తీసుకోవడం వల్ల ఒనగూరే ప్రయోజనాల గురించి వారు తెలుసుకోవాలని కోరారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, పంచాయతి కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు వాణి, జ్యోతి, స్వప్న, నీల, ఆయా అమ్మి పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



### మున్సిపల్ వైస్ చైర్మెన్ రేగూరి విజయపాల్ రెడ్డి

**పరకాల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ భక్తిభావనను పెంపొందించుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి కోరారు.ఈ మేరకు మంగళవారం వినాయక వేడుకల సందర్భంగా పట్టణంలోని 1;9వ వార్డు చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ముందుగా గణనాథుడికి పూల మాలలు వేసి తమ మొక్కులను తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.నిమజ్జన సమయంలో నిబంధనలను పాటించి జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.ముఖ్యంగా యువకుటు ముందుకు వచ్చి దేవుని సన్నిధిలో అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ ఏకు రాజు, తెరాస 16,18,19 వార్డు అధ్యక్షులు ఏకు రాజు, ఏకు రఘుపతి, బొట్ల నరేష్, నాయకులు మేకల దేవేందర్, ఏకు కృష్ణ, ఈశ్వర్, యూత్ అధ్యక్షుడు ఏకు సరేష్, ఏకు ప్రవీణ్, ఎల్లురి చిన్నూ, సాయి, బాబా, రంజిత్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో అన్నదానం



**గంగారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విగ్రహదాత పల్లె రమేష్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా సర్పంచ్ గొగ్గెల్ల సుగుణలక్ష్మయ్య, కోదండరామాలయ చైర్మన్ సైప సురేష్‌లు గణపతికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణపతి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్య. గణపతి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గిరిగాని రవి, పూజారి రవి, సాంబయ్య, రాంచందర్, రవి, అశోక్, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.





## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కాకతీయ ఆటో యూనియన్ సిఐటియు అనుబంధ నూతన కమిటీని సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోగుల అశోక్, కార్యదర్శిగా చిలుకలపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులుగా నమిండ్ల రవికుమార్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన బాధ్యులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సభ్యుల సహకారంతో యూనియన్ అభివృద్ధికి పాటుపడుతామన్నారు.

## చనిపోయిన కుటుంబానికి జీవిత బీమా భరోసా

**మహబూబాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మండలంలోని అమనగల్ గ్రామానికి చెందిన చెన్నబోయిన వెంకన్న మరణించగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో వెంకన్న భార్య చెన్నబోయిన పద్మకు లక్ష రూపాయల చెక్కును ఎల్ఐసి ఏడిఎం రాంమోహన్ రావు చేతుల మీదుగా అందచేశారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ ద్వారా ఎలాంటి ఇబ్బదులు తలెత్తకుండా త్వరితగతిన చెక్కులు ఉరావదానికి కృషి చేసిన ఏజెంట్ నూకల యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ధరణి పోర్టల్‌ను సవరించి రైతుల భూరికార్డులను ప్రక్షాళన చేపట్టాలి

**- ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డికి బహిరంగలేఖ**

*శాయంపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:* ధరణిపోర్టల్‌ను సవరించి రైతుల భూరికార్డులను ప్రక్షాళన చేపట్టాలని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డికి కాంగ్రెస్‌పార్టీ శాయంపేట మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మంగళవారం బహిరంగలేఖ రాశారు. ఈసందర్భంగా బుచ్చిరెడ్డి రాసిన లేఖలోని వివరాలు ఇలా ఉన్నాయి.. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల భూములను సాదాబైనామా కింద కొనుగోలు చేసి భూమి అనుభవిస్తున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసిన విషయం తెలిసినదే. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ధరణి పోర్టల్ కారణంగా అనేకమంది చిన్న, సన్నకారు రైతులు కాస్తులో ఉండి భూమిని అనుభవిస్తున్న వారి భూమి రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాగా, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగు చున్నారన్నారు. అధికారులు మాత్రం రైతులనుంచి దరఖాస్తులు స్వీకరించడమే తప్ప ధరణీ పోర్టల్‌లో



మాకు ఇట్టి సమస్యలను పరిష్కరించే అధికారం లేదని వారు సమాధానం చెబుతు న్నారన్నారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులు కలెక్టర్ గారి లాగిన్‌లో పెండింగ్‌లో ఉంటున్నాయి తప్ప ఇప్పటివరకు పరిష్కరించబడలేదు. దీనివలన మండలంలోని వివిధ రకాల భూసమస్యలు న్న రైతులు ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాల కారణంగా వారిసమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక వారికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న రైతుబందు రైతుభీమా వంటి పథకాలు అందడం లేదు. మీరు నేటినుంచి ప్రారంభ మవుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ధరణిపోర్టల్‌లో ఉన్న సమస్యల కారణంగా రైతుల భూములు రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాక వారు పడుతున్న ఇబ్బందులను స్పీకర్ ద్వారా సభ దృష్టికి తీసుకెళ్లి వెంటనే ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్య లను సవరించి ధరణి లాగిన్‌లో పెండింగ్‌లో న్న భూసమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## విద్యార్థి యువతపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన లాఠీచార్జిని నిరసిస్తూ పీడీఎస్‌యు ర్యాలీ

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:*




విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, యువతకు నిరుద్యోగ భృతి, విద్యా, ఉద్యోగ అవకాశాలు ఎప్పుడు కల్పిస్తారని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే ప్రయత్నం చేసిన పీడీఎస్‌యు, పీవైఎల్ నాయకులపై సోమవారం నిజామాబాద్‌లో అకారణంగా పోలీసులచే లాఠీచార్జి చేసి అక్రమంగా అరెస్టు చేయడం కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ ఫాసిస్టు పాలనకు నిదర్శనం అని పీడీఎస్‌యు యూనివర్శిటీల కోఆర్డినేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ కోకన్వీనర్ బి.నరసింహారావు, రాష్ట్రనాయకులు ఖుద్రత్‌ఆలీలు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం కేయూలో నిజామాబాద్‌లో జరిపిన లాఠీచార్జిని నిరసిస్తూ పీడీఎస్‌యు ఆధ్వర్యంలో కేయూ రెండవ గేటునుంచి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వి.కోటేశ్వర్, రమేష్, సాగర్, సతీష్, నాగేందర్, వినోద్, అశోక్, చంద్రశేఖర్, శ్రీను, అరుణ్, సుజాత, మౌనిక, రమాదేవి, జ్యోతి పాల్గొన్నారు.

## గిరిజన బాలికల హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్‌లను వెంటనే సస్పెండ్ చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ*



గిరిజన బాలికల హాస్టల్, ప్రిన్సిపాల్, వార్డెన్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని,సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గుచేటని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబురావు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో విద్యార్థులు విష ఆహారం తిన్న 50మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురై నగరంలోని ఎంజిఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించడం జరిగిందని ఈ ఘటనకు కారణమైన హాస్పటల్ వార్డెన్ ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, దళిత గిరిజన విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్షత చూపతుందని, సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గుచేటని, దళిత గిరిజన ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకొని హాస్టళ్ల వసతులను మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంకేశ్వరరావు, రాంచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:*



కేయూ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎస్.జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ పరీక్షలుజరిగే హ్యుమానిటీస్ బిల్డింగ్, ఫిజిక్స్, గణితశాస్త్ర విభాగాలను వీసీ ఆచార్య టి.రమేష్ సందర్శించారు. ఖమ్మం జిల్లాలోని పరీక్షా కేంద్రాల ఆన్సర్ పేపర్‌లను ఖమ్మం పీజీ కళాశాలలో సమర్పించాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎస్.జ్యోతి తెలిపారు.

## ఓటరు నమోదుపై మహిళా సంఘాలకు అవగాహన

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*




కొత్తగా ఓటు హక్కు వయసు వచ్చిన వారు తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకునేందుకు చేయవలసిన కార్యక్రమంపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కలిగించారు. ఈమేరకు మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న మట్టెవాడ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. తమ కుటుంబంలో ఓటు హక్కు వయసు వచ్చిన వారి పేర్లను నమోదు చేయించడాన్ని పొదుపు సంఘాల మహిళలు భాధ్యతగా తీసుకోవాలని ఐకెపి ఎపిఎం రవీందర్ ఈ సందర్భంగా కోరారు. ఓటరు నమోదుకు, సవరణలకు ఉపయోగించే పత్రాల గురించి, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవడం గురించి మహిళలకు వివరించారు. అదే విధంగా పొదుసు సంఘాల మహిళలు రుణసదుపాయం పొందే విధానం, తిరిగి చెల్లింపు భాధ్యతల గురించి కూడా తెలయజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ, రైతు కోఆర్డినేటర్ యాకుబ్‌పాషా, విఓఎలు రాములు, రాధ, రమ, బిఎల్ఓలు, గ్రామైక్యసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్‌లో మన ఓరుగల్లు

*ప్రభాతవార్త ప్రతినిధి,హన్మకొండ*

యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెరి ్నంగ్ సిటీస్‌లో మన ఓరుగల్లు నగరం చోటు సంపాది ంచుకున్నందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రజలకు శుభాకా ంక్షలు తెలిపారు.చారిత్రక ఓరుగల్లు నగరానికి యునెస్కో గ్లోబల్ నెట్ వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్‌లో చోటు దక్కడం మరో మంచి గుర్తింపు అన్నారు.ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన అన్ని విధాలా సహకరించిన సీఎం కెసీఆర్,మంత్రి కేటీఆర్‌కి మంత్రి ధన్యవాదాలు చెప్పారు.ఇందుకు సహకరించిన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులకు,అధికారులకు మంత్రి ఎర్రబెల్లి కృతజ్ఞతలు తెలిపారు

## పారా లీగల్ వాలంటీర్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగింపు

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,వరంగల్ కార్యదర్శి జె.ఉపేందర్ రావు అద్యకతన నిర్వహించిన పారా లీగల్ వాలంటీర్ల రెండు రోజుల కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఇందులో భాగంగా రెండవ రోజున సోమవారం వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్-కం-వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి మరియు హక్మకొండ జిల్లా ప్రధాన మూర్తి ఎం.కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాదాదేవి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవాదికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని తెలిపారు.ఈ శికణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను,చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సి ందిగా తెలిపారు.న్యాయ సేవాధికార సంస్థల విదులను, లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పి ఏ పైరుడు న్యాయాన్ని కోల్పోకుండా పారా లీగల్ వాలంటీర్లు భాద్యత తీసుకోవాలని తెలిపారు.రెండు రోజుల శికణ పొందిన పారా లీగల్ వాలంటీర్లకు గుర్తింపు కార్డులను జిల్లా ప్రధాన న్యాయమూర్తులు అందించారు.

## హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన అఖిల భారత విద్యార్థి పరిషత్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి జరిగిన ఫుడ్ పాయిజన్‌లో 18 మంది విద్యార్థులు ఎంజిఎం హాస్టిల్ నందు చికిత్స పొపందుతున్న వారిని ఎబీవీపీ బృందం కలిసి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం సర్కిల్ వద్ద రాష్ట్ర వ్యాప్తంగా వేలాది హాస్టళ్లలో వరుసగా ఫుడ్ పాయిజన్ అ వుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్రసంయుక్త కార్యదర్శి మాచర్ల రాంబాబు, వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ చింతకింది సంతోష్, జిల్లా కన్వీనర్ చత్రపతి శివాజీ, కార్యవర్గ సభ్యులు భార్గవ్‌కుమార్, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య శ్రీనివాసరావును సన్మానించిన వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక అవార్డుపొందిన ఆచార్య టి.శ్రీనివాసరావును వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆచార్య శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. మరిన్ని ఉన్నత ఉత్తమ అవార్డులు పొందాలని వారు ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# బీసీలను విస్మరిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

*నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

బీసీలకు అండగా ఉంటానని మాయమాటలతో మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు బీసీలను విస్మరిస్తున్నరని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి అన్నారు.ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి, రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఓబీసీ నర్సంపేట పట్టణ పూర్తి కమిటీని నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి నుండి బీసీలకు తగిన న్యాయం జరగడం లేదని బీసీలను పూర్తిగా టిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. నర్సంపేట మార్కెట్ కమిటీ బీసీలకు కేటాయించి ఒక బీసీ



చైర్మన్‌ను నియమిస్తే రాజకీయంగా బీసీలు ఎక్కడపైకి వస్తారో అన్ని ఇప్పటి వరకు మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నియమించకపోవడం ఇక్కడి స్థానిక శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డికి రాష్ట్రం ప్రభుత్వానికి బీసీల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని రానున్న రోజుల్లో బీసీలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నర్సంపేట నియోజకవర్గంలో దొంతి మాధవరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

**ఓబీసీ కమిటీ ఎన్నిక...**

నర్సంపేట కాంగ్రెస్ ఓబీసీ పట్టణ అధ్యక్షులుగా పోతారబోఇన చంద్రమౌళి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కంచర్ల వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఓర్సు సాంబయ్య, నాడెం నేష్, అపదారపు శ్రీనివాస్, పెద్దపల్లి శ్రీనివాస్, వేముల బిక్షపతి, ప్రధాన కార్యదరిశగా పోశాల రవీందర్, ఓర్సు శ్రీనివాస్, దేవాండ్ల రాంబాబు, కార్యదర్శులుగా కొల్లూరి రాము, టి.రాంచందర్, మనుగొండ రాజేష్, రాదారపు ప్రవీణ్, పానుగంటి రవి, చిగురు కమలాకర్, గుండు రాజు, తాళ్లపెల్లి శ్రీనివాస్, కొల్లూరి రాజు, వేల్పుల కుమారస్వామి, నేతునూరి రాజు, కొలువుల గోపి, వంగపండ్ల రాజ్‌కుమార్, నిమ్మలబోయిన శ్రీను, నీరటి రంజిత్, తొగరు కిరణ్, మేర్గ పైడి, మచ్చకంటి మనోజ్‌కుమార్‌లను నియమించారు.

## ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



ప్రతి ఓటరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎంపిటిసి పిండి కుమారస్వామి సర్పంచ్ మోడెం విద్యాసాగర్ ఏడెల్లి రజిత ఉమేష్ రెడ్డి అన్నారు. మండలంలోని చాపలబండ తిమ్మంపేట గ్రామంలో బుధవారం ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్నా ఓటరు ఐడికి ఆధార్ లింక్ చేయించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమేష్, స్రవంతి బీఎల్‌వోలు మోడెం శ్రీలత, రడం కవిత, సంకటి రజిత, సంకెల్ల స్వామి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

*దుగ్గొండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



రౌడీషీటర్లు సత్ ప్రవర్తన కలిగిఉండాలని స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు.మండల కేంద్రం పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎటువంటి నేరాలు పాల్పడవద్దన్నారు. అనంతరం తహసీల్దార్ ముందు పది మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

## వినాయక నిమజ్జనానికి అందరూ సహకరించాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టాపన చేసిన వినాయకుడి నిజ్జన కార్యక్రమానికి అందరు సహకరించాలని స్థానిక ఏసిపి ఎన్.సంపత్‌రావు, కోరారు. శనివారం పట్టంలోని సిటిజన్ క్లబ్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన సదరస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి సంపత్‌రావు మాట్లాడుతూ నిజమ్జనంలో పోటీలు పడకూడదని ఒకరి తర్వాత ఒకరు వరుస క్రమంలో విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. అందరు సమన్వయంతో కలిసి మెలిసి ఒకరి కొకరు సహకరించుకునేలా ఎలాంటి సంఘనలు జరగకుండా ఉంటాయన్నారు. నిమజ్జనాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సదస్సులో స్థానిక ఆర్డీవో పవన్‌కుమార్, తహసీల్దార్ రాంమూర్తి, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, సిఐ పులి రమేష్‌గౌడ్, దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్; నెక్కొండ సిఐ హతిరామ్‌నాయక్, స్థానిక ఎస్ఐ రవీందర్, సబ్‌డివిజన్‌లోని అన్ని మండలాల ఎస్ఐలు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రామాలయం నిర్మాణానికి దాతల విరాళం

*ఖానాపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం శివాలయం ఆలయాలకు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాజీ ఎంపిపి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు సావిత్రమ్మలు 50116 రూపాయలు గుడి నిర్మాణానికై విరాళాన్ని అందజేసినట్లు ఆలయ అభివృద్ధి సొసైటి చైర్మన్ రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పత్తాల వెంకటేశ్వర్రావు, సెక్రటరి ఎర్రబెల్లి వసంతరావు, కోశాధికారి మోహన్‌రావు తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గోగుల

*నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



పట్టణంలోని 24వ వార్డు శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజ, అన్నదానకార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండి ప్రవీణ్, నేదునూరి మధు, పొదిల్ల గౌతమ్, పెద్ద బట్లు, చిన్న బల్లూ, రాంకీ, గణేష్, అభినయ్, సన్నీ, అవినాష్, రాజేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

*నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



నర్సంపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రమౌళికి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక అయిన సందర్భంగా రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు పంజాల రాజుగౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు, వరంగల్ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌రావుగౌడ్, సంఘం నాయకులు మచ్చిక నర్సయ్యగౌడ్‌లు చంద్రమౌళిని న్మానించారు.

## తెలంగాణ ఉద్యమకారుడు భక్కి చందు మృతి

*నెక్కొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*



చంద్రుగొండ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వీరాభిమాని,తెరాస పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వహించిన భక్కి చందు గత కొద్ది కాలంగా ఆనారోగ్యంతో బాదపడుతూ,సోమవారం సాయంత్ర ం చంద్రుగొండ గ్రామంలో వారి ఇంటి వద్ద అకాల మరణం చెందినారు.భక్కి చందు భౌతికకాయాన్ని సందర్శించి,వారి మృతి పట్ల నివాళులర్పించి,తన ప్రగాఢ సంతాపాన్ని జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న తెలియజేశారు.నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, ఎంపీపీ జాటోత్ రమేష్, మండల నాయకులు గుంటుక సోమయ్య, తాటిపల్లి శివకుమార్, కొణిజేటి బిక్షపతి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తెరాస పార్టీ నాయకులు, భక్కి చ ందు మిత్రులు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు తదితరులు చందు మృతి పట్ల నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## పీవైఎల్ రాష్ట్ర క్లాసులు విజయవంతం చేయాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్రద రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 12, 13వ తేదిలలో మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ క్లాసులలో నిరుద్యో సమస్యలపై జాతీయ అంతర్జాతీయ యువతపై వస్తున్న మార్పులు హిందుత్వం యువతరంపై దాని ప్రభావం అనే అంశంపై శిక్షణ తరగతులు బోధించడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో, దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య అంతర్గత రాజకీయ శిక్షణ పాఠ్యాంశాలను బోధించడం జరుగుతుందన్నారు. దేశంలో విద్యారంగంలో గానీ వ్యాపార రంగంలో ఇతర రంగాలలో ఉన్న నిరుద్యోగ సమస్యలు ఇప్పుడు యువతపై పెనుభారంగా మారడం ఈ రంగాలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి దాన్ని దేశ భవిష్యత్తును దేశ ఆస్తులను ప్రైవేటు బడా వ్యాపారస్తులకు వేలం వేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు.



# విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**అభ్యసన ఫలితాలు రాబట్టాలి**

**తొలిమెట్టును విజయవంతం చేయాలి**

**ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్‌లు రాయాలి**

**క్వాలిటి విద్య కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి**

*వెంకటాపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*
విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని క్వాలిటి విద్య కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ జనగాం బాబురావు ఆధ్వర్యంలో జరిగిన కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాల వారీగా సామర్థ్యాలు, సూక్ష్మ సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలను రాబట్టాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు తొలిమెట్టు కార్యక్రమం లక్ష్యాలకనుగుణంగా బోధన చేయాలని, లెసన్ ప్లాన్‌లు తయారు చేసుకొని, దాని ఆధారంగా బోధన చేయాలని ఆయన కోరారు. తెలుగు, గణితం పాఠ్యాంశాలలో 90 నిమిషాలు పీరియడ్ సమయం కేటాయించుకోవాలని అందులో 45 నిమిషాలు బోధనకు, 45 నిమిషాలు కృత్యాలకు సమయం కేటాయించాలని తెలిపారు. ప్రతి ఐదు రోజులు బోధించిన తరువాత ఆరవ రోజు విద్యార్థులకు స్లిప్ టెస్ట్ పెట్టాలని, వారి ప్రగతిని నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను సాధించే దిశగా కృత్యాధార బోధన చేయాలని సుదర్శన్ రెడ్డి తెలిపారు. తొలిమెట్టుకు అనుగుణంగా టైమ్ టేబుల్ తయారు చేసుకోవాలని వారికి టైం టేబుల్‌ను వివరించారు. ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కనీసం తెలుగు, ఇంగ్లీషులో చదవడం, రాయడం, గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, ఆర్పీలు చల్ల షర్మిల, ఒడెల వేణుగోపాల్, శ్రీనివాస్, సీఆర్పీ కుమార్ పాడియా, దేవేందర్, కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు రఘుపతి, ప్రవీణ, షర్మిలకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు నేతృత్వంలో ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించారు.



# క్షేత్ర స్థాయిలో వైద్య సేవలందిస్తున్న ఆశాలకు కనీస వేతనాలు అమలు చేయాలి

**ఆశా యూనియన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలదేవి**

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*
క్షేత్ర స్థాయిలో వైద్య సేవలందిస్తున్న ఆశాలను ప్రభుత్వం ఆశాల హక్కులను కాలరాస్తూ చిన్న చూపు చూస్తుందని ఆశా యూనియన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పస్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆశా కార్యకర్తల సమావేశం రాధ అధ్యక్షన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రత్నం నీలాదేవి పాల్గొని మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో మారు గ్రామాలలో సైతం ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశాలకు పనికి తగ్గ వేతనాలు అమలు చేయడంలో (కేసులను బట్టి) పారితోషకాలు వేస్తూ ఆశాల శ్రమను దోపిడి చేస్తున్నారని మండి పడ్డారు. కేసులను బట్టి వేతనం కాకుండా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్న విధంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో పారితోషకాల జీవోను రద్దు చేసి ఫిక్స్డ్ వేతనాలు ప్రకటించాలని అన్నారు. అలాగే హెల్త్ కార్డులు, 6 నెలల పీఆర్సీతో పాటు రాష్ట్రంలో మొదటగా చేపట్టిన సిరిసిల్ల ములుగు జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హెల్త్ ప్రొఫైల్ ప్రోగ్రాం మూడు నెలలు కష్టపడి పూర్తి చేయగా కనీసం ఇప్పటి వరకు రవాణా, జీత భత్యాలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. 106 స్ఫూర్తితో ఆశాలు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 11న కేంద్రంలో ఆశా జిల్లా 2వ మహా సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటిఆశాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబబోయిన రవి గౌడ్, పద్మ, మరియమ్మ, అనిత, రజిత, నాగమణి, కనుక లక్ష్మీ, కోమల, రాధిక, సుభద్ర, శ్యామల, బేబితదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆటంకంగా మారిన మావోయిస్టులు

**యువత జీవితాన్ని అందకారం చేసుకోవద్దు**

**అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**ఏఎస్పీ అశోక్ కుమార్**

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :*
ఏజెన్సీ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టులు ఆటంకంగా మారారని ఏఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా నవ ప్రజాతంత్ర విప్లవం సాధ్యమనే ముసుగులో అనేక హింసాత్మక కార్యక్రమాలకు పాల్పడుతున్న మావోయిస్టులు ప్రజలలో అనేక అపోహలు సృష్టించి వారి సాధారణ జీవనానికి విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. మావోయిస్టులు రాజ్యాధికారం అనే భ్రమలో హింసను ప్రేరేపిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి మాటలు నమ్మి యువత తమ బంగారు భవిష్యత్‌ను అందకారం చేసుకోవద్దన్నారు. మావోయిస్టులు తమకు వ్యతిరేకంగా ఉన్న వారిని పోలీస్ ఇన్‌ఫార్మర్‌లు అనే నెపంతో కాల్చి చంపుతున్నారని అన్నారు. మావోయిస్టు కార్యకలాపాలలో పాల్గొన్నా, ఎటువంటి సహాయ, సహకాలు అందించినా, ససాంఘీక కార్యక్రమాలలో పాల్గొన్నా చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా ప్రజా రక్షణ వ్యవస్థ నేరాల నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలను పోలీసులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం మరియు గిరిజన ప్రాంతాలలో ఎక్కువ మందికి చేరువ కావాలనే ఉద్దేశంతో పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఎలాంటి మావోల ప్రకటనలకు భయపడకుండా సాధారణ జీవితం గడపాలని మావోయిస్టు పార్టీలు మరియు నాయకులకు సంబంధించిన సమాచారం, వారికి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాలను వెంటనే పోలీస్‌లకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ములుగు వార్త



## జవహర్‌నగర్ ఉపసర్పంచ్‌గా శంకర్

**ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడతా**

**నూత ఉపసర్పంచ్ మడికంటి శంకర్**

*వెంకటాపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*
వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్ గ్రామ ఉపసర్పంచ్‌గా టీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు మడికంటి శంకర్ మంగళవారం ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో శనిగరపు రమా రమేష్ అధ్యక్షతన మండల ఎంపీడీఓ సిహెచ్. శ్రీనివాస్ పర్యవేక్షణలో రిటర్నింగ్ టి. ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ ఎన్నికకు ఎనిమిది వార్డు సభ్యులు ఉండగా ఆరుగురు వార్డు సభ్యులు హాజరయ్యారు. అందులో నలుగురు వార్డు సభ్యులు చేతులు ఎత్తే పద్ధతి ద్వారా శంకర్‌ను ఉపసర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఉపసర్పంచ్‌గా ఎన్నికైన శంకర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తోటి వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నందున గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్‌తో సమన్వయంగా ఉంటూ, అధికారుల సహకారంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దూలం రఘు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జంగాలపల్లి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడు**

**జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వీరేందర్**

*ములుగు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :*
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వీరేందర్ ఆధ్వర్యంలో సోమవారం గురుపూజోత్సవం కార్యక్రమం జరిగింది. డా. సర్వేపల్లి



రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులందరికి శాలువాలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ తమిళనాడులోని తిరుత్తణి సమీపంలోని ఓ కుగ్రామంలో 1888 సెప్టెంబర్ 5న జన్మించాడని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి భారత రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. చదువు నేర్పిన గురువులు తల్లిదండ్రుల తరువాత రెండవ స్థానం వారిదని, అందుకే గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వర అన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి చైర్మన్ సునిత, ఉపాధ్యాయులు ఎస్. రవీందర్, బి. వీరభద్రయ్య, బి. సుధాకర్, ఆర్. కృష్ణమూర్తి, కె. అరుణకుమారి, ఎల్. విజయ, ఎండీ. హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌లు పంపిణీ చేసిన సర్పంచ్

*వెంకటాపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :* వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీపురం (పట్వారిపల్లె) గ్రామంలో గ్రామ సర్పంచ్ చెన్నోజు సూర్యనారాయణ కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తనుగుల రాజు, వార్డు సభ్యులు ఊరపెద్ది స్వామి, కన్నెవేణి రజిత, యాదండ్ల బుచ్చమ్మ, కొండల లక్ష్మీ, హేమ అర్జున్, బందారి కొంరయ్య, పంచాయతీ కార్యదర్శి జాడీ రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.త

# జాతీయ జెండాలు వ్రేలాడుతున్నాయి

### అధికారులు మేల్కొండి
### వేడుకలు ముగిసిన తీయని జెండాలు
### గ్రామాల్లో అస్తవ్యస్థంగా జెండాలు





**ప్రభాతవార్త – చెన్నారావుపేట:**
దేశంలోనే అత్యున్నతమైన విలువ కలిగిన జాతీయ జెండా మండలంలో వేలాడుతూ అబాసుపాలు అవుతుందనడానికి ఈ దృశ్యాలే నిదర్శనంగా నిలుసు_్తన్నాయి.భారత దేశ 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఎంతో కన్నుల పండుగగా జరిగాయి.ఇందుకోసం హర్‌గర్ తిరంగ వేడుకలను ఆగస్టు 8 నుంచి 22 వరకు చేపట్టారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ దేశ సమైఖ్యత సార్వభౌమత ్యం ఉట్టి పడేలా ఈ వేడుకలు జరిగాయి. పక్షం రోజుల పాటు రోజుకో కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో పంపిణి చేసిన జాతీయ జెండాలు ఇంటింటా రెప రెపలాడాయి.

### వేడుకలు ముగిసిన తొలగని జెండాలు....

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22 వరకు వేడుకలు ముగిశాయి. అనంతరం అట్టి జెండాలను తొలగించి నియమ నిబంధనల ప్రకారం భద్రపరచాల్సి ఉంటుంది. దీనిపై సంబందిత క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. అలాంటిది మండలంలో ఎక్కడ చూసిన జాతీయ జెండాలే కనిపిస్తున్నాయి. వేడుకలు ముగిసి రోజులు గడుస్తున్నా జెండాలు తీయక పోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వాతంత్ర్య గణతంత్ర్య రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు మాత్రమే ఎగురాల్సిన జెండాలు నేడు రోడ్లవెంట ఇండ్లపైన ఎగురుతూ రెపరెలపాడుతూ ఉన్నాయంటున్నారు. పలు చోట్ల వేలాడుతూ అడ్డంగా నిలువువుగా ఉన్నాయంటూన్నారు. ఇది జాతీయ జెండాకు అవమానమని పేర్కొంటున్నారు. దీనిపై సంబందిత అధికారులు స్పందించి వెంటనే జెండాలను తొలగించి భద్రపరచాలని కోరుతున్నారు.

### వెంటనే తొలగిస్తాం.. ఎంపిడివో...

కాగా నిబంధన మేరకు ఆగస్టు 22 తోనే జెండాలను తొలగించాల్సిన బాధ్యత తమపై ఉందని ఎంపిడివో దయాకర్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ఇట్టి దీనిపై సంబందిత పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారి చేయడం జరిగిందని వెంటనే జెండాలను తొలగించి భద్రపరిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న స్వచ్ఛత కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ గురుకులం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5 నుండి 11 వరకు స్వచ్ఛత వారోత్సవాలను చేపడుతున్నామని, జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి వసతి గృహాల్లో ప్రత్యేక జిల్లా స్థాయి అధికారులు భాగస్వాములవుతారని విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వాములను చేయాలన్నారు.

## ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ సంధ్యారాణి





**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:**
నకిలీ ఓటర్ల నిర్మాలనకు జిల్లాలోని ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం హన్మకొండ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు ఆధార్ అనుసంధానం ఎపిక్‌లో మార్పులు, సవరణలకు సంబందించిన వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఓటరు చైతన్య కార్యక్రమాలో ఉపాధ్యాయులు స్వయం సహాయక సంఘాల మహిళలు భాగస్వాములు కావాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫారం ఓటరుగా ఫారం 6బి ద్వారా ఆధార్ అనుసంధానం నమోదు చేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వాసుచంద్ర, మెప్మాపీడీ భద్రునాయక్, ఎన్నికల పర్యవేక్షకులు వలక్ష్మి, డీటీ సమ్మక్క, వివిధ కళాశాలల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించేందుకే క్రీడా ప్రాంగణాలు

**మరిపెడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**
క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకే గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ప్రభుత ్వం ఏర్పాటుచేస్తుందని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంపురం, చిల్లంచర్ల, ఎల్లంపేట, ఆనెపురం గ్రామాలలోని నూతనంగా మంజూరైన ఆసరా ఫించన్ల లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం గిరిపురం గ్రామంలోని గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు 57 సం॥లు దాటిన వారందరికీ ఆసరా ఫించన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. అర్హులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు క్రీడల పట్ల దృష్టి సారించాలని కోరారు. క్రీడలతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, వైస్ ఎంపీపి గాదె అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపి వెంకన్న, ఓడిసిఎంఎస్ చైర ్మన్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఆయా రగామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## భోజన విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు
### కస్తూరిభాను ఆకస్మీక తనిఖీ చేసిన యంపిడిఓ




**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
ఇటీవల ప్రభుత్వ హస్టల్స్‌లలో ఫుడ్ పాయిజనింగ్ అయి విద్యార్థులు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు అవుతున్న నేపథ్యంలో కాటారం కస్తూరిభా విద్యాలయానికి యంపిడిఓ పెద్ది ఆంజనేయులు కాటారం పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్‌తో కలిసి అకస్మీకంగా తనిఖీ చేశారు. ప్రత్యేకాధికారి సునీత బియ్యం తీసుకొని రావాడానికి మహదేవపూర్ వెళ్లినట్లు ఇంచార్జ్ తెలిపినట్లు తెలిపారు. విద్యార్థుల భోజన విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసినట్లు తెలిపారు. పాఠశాల పరిసరాలు, వంటశాల మరియు సామాగ్రి భద్రపరిచే గది శుభ్రంగా ఉన్నందున సిబ్బందిని అభినందించారు. పాఠశాల వెనుక భాగంలో మురుగునీరు నిల్వ ఉండి దోమల బెడద ఉందని తెలుపగా పై అధికారుల దృష్టికి తీసుకెల్తామని తెలిపారు.

## పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యునిస్టులది

**బచ్చన్నపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**
భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విరోచితంగా పోరాడి నాలుగువేల మంది అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో సుమారు పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యునిస్టులకు ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గొల్లపల్లి బాపిరెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేట మండల కమిటీ సమావేశం రావు రవీందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాపురెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి జనగామ జిల్లాలో సాయుధపోరాటం వారోత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో సాయుధ పోరాట వీరుల స్థూపాలను సందర్శించి వారి త్యాగాలను గుర్తించి చివరగా 17వ తేదీన జనగామ జిల్లాకేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు సీపీఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి వస్తున్న సందర్భంగా పెద్దఎత్తున ప్రజలను సమీకరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, రామగళ్ల అశోక్, తాడూరు వెంకటమ్మ, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, కాగిత శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రసాయనశాస్త్ర విభాగంలో బోడ ఉమకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



కేయూ రసాయశాస్త్ర విభాగ పరిశోధకురాలు బోడ ఉమకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బోడ ఉమా "సింథసిస్ క్యారెక్టరైజేషన్, బయోలాజికల్ ఎవాల్యుయేషన్ అండ్ మోలిక్యూర్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ సమ్ న్యూ డిస్ట్రిబ్యూటెడ్ ఫైవ్ మెంబర్డ్ హెటిరోసైకిల్ కాంపౌండ్స్" అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య జి.హనుమంత్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ బోడ ఉమను పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# సమాజం ప్రతి పౌరుడు పొదుపు అలవర్చుకోవాలి

## యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సత్యం



**సంగెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

సమాజంలోని ప్రతి పౌరుడు, తమ కుటుంబ జీవనం కోసం పొదుపును అవర్చుకోవాలని యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సత్యం తెలిపారు .సంగెం మండల కేంనదరంలోని యూనియన్ బ్యాంక్ (ఆంధ్రబ్యాంక్) సంగెం శాఖ బ్రాంచ్‌లో బ్రాంచ్ మేనేజర్ యాకర అనీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు గావించిన యూనియన్ గోల్డ్ లోన్ పాయింట్‌నురీజనల్ మేనేజర్ సత్యం సంగెంమ ండల ఎంపీపీ కళావతి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాతాదారుల నుద్దేశించి, సత్యం మాట్లాడుతూయూనియన్ బ్యాంక్ కల్పిస్తున్న పథకాలను ప్రతి ఒక్క ఖాతాదారుడు పొదుపు మహిళా సంఘాలు సద్వినియోగపర్చుకోని అభివృద్ధిచెందాలని వీటితో పాటు వారికి అత్యవసరం మూలధనం కోసం అలవర్చుకున్నపుడే వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని నేటి పొదుపే రేపటి మూలధనంగా నిలుస్తుందని ఈ మూలధనమే అపత్కాల బంధువుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు. మహిళా సంఘాలు, ఇతర వినియోగదారులు, తాము పొందిన ఋణాన్ని బ్యాంక్ వారు సూచించిన నిర్దేషిత కాలంలో చెల్లించి, ఉత్తమ ఖాతాదారులుగా అభినందించబడాలని ఆయన ఖాతాదారులకు సూచించారు. ఎంపీపీ కందకట్ల కళావతి మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ వినియోగదారుల కోసం, యూనియన్ బ్యాంక్‌లో గోల్డ్‌లోన్ పాయింట్ ప్రారంభించడం, హర్షనీయమని దీనిని ప్రతి ఒక్క ఖాతాదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆపదలో ఉన్నవారికి గోల్డ్‌లోన్ ఎంతో అండగా ఉంటుందని, ప్రైవేటు బ్యాంక్‌ల్లో కంటే ప్రభుత్వ బ్యాంక్‌ల్లో గోల్డ్‌లోన్ తీసుకోవడం ఉత్తమమైన మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య, మండల రైతు సమితి అధ్యక్షులు కే.నరహరి ఊకల్‌యూనియన్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ గీసుగొండ బ్రాంచ్ మేనేజర్, రణధీర్ కొమ్మాల బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, సెర్ఫ్ సిబ్బంది రైతులు వినియోగదారులు, మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## వీఆర్‌ఏల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించుతా



**సంగెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న వీఆర్‌ఏల సమస్యలను ప్రస్తావించుతా అని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వీఆర్‌ఏల సంఘం పిలుపుమేరకు నియోజకవర్గ పరిధిలోని సంగెం గీసుగొండ పరకాల, నడికూడ, ఆత్మకూర్ దామెర, మండలాల్లో నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలు సోమవారం అసెంబ్లీ సాక్షిగా, వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీల పత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు. వీఆర్‌ఏలు పడుతున్న కష్టాలు, వారి కుటుంబ ఆర్థిక స్థితి గతులను, ధర్మారెడ్డికి సంక్లుప్తంగా విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల మంగళవారం నుంచి నిర్వహించే అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర వీఆర్‌ఏల సమస్యలపై ప్రస్తావించుతానని జీఓ విడుదల అయ్యే వరకు మీ గురించి మాట్లాడుతానని మీరు లైవ్‌లో పత్రికల్లో చూడండీ అని వీఆర్‌ఏలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీనిపై వీఆర్‌ఏలు ఆనందాన్ని వ్యక్తపరుస్తు ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ మండల జాక్ చైర్మన్ సంపత్, కన్వీనర్ గాయపు నరేందర్, వంగేటి సత్యం, నూనేస్వామి, వరంగల్ జిల్లా వీఆర్‌ఏల ప్రధాన కార్యదర్శి జీజుల సత్యదేవ్, సంగెం మండల వీఆర్‌ఏల జాక్ చైర్మన్ ప్రవీన్ కుమార్, పర్కాల నియోజకవర్గ అన్ని మండలాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లోని ది వరంగల్ బిలియర్స్ అండ్ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద మంగళవారం వరంగల్ మహానగర పాలక మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ దంపతులు ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తోట హరీష్, క్యాషియర్ వంగరి రవి, అసోసియేషన్ సభ్యులు జడల సుకుమార్, గన్ను సత్యనారాయణ, ఆడెపు శ్రీనివాస్, పాల్గొన్నారు.



# విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

## ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్

### వాగ్దేవిలో ఘనంగా ప్రేరణ 2022 వేడుకలు



**మామునూర్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త**

కామర్స్ విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్ అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని 17వ డివిజన్ బొల్లికుంట వాగ్దేవి మేనేజ్మెంట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ 2022 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌బిఐ డిప్యూటీ మేనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్ పాల్గొని కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మార్కెటింగ్ కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి వాగ్దేవి విద్యా సంస్థల డైరెక్టర్ చందుపట్ల వాహినిదేవిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి మారుతున్న నవీకరణలను సమీకరించి నైపుణ్యత కలిగిన వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రేరణ 2022లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ చైర్ పర్సన్ బోర్డు ఆఫ్ స్టడీస్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ మ్మెంట్ అమరవేణి, ఎస్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ థామస్ ప్రొఫెసర్ రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠ్య ప్రణాళికలను అనుసరిస్తూ నూతన ఆవిష్కరణలు చేస్తూ విద్యార్థులు బిజినెస్ మేనేజ్మెంట్ రంగంలో ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ భాస్కర్‌రావు, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్‌రెడ్డి, ప్రసాదరావు, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శశిధర్‌రెడ్డి, ప్రొఫెసర్లు ఎస్ఎస్‌విఎన్ శర మ్మబెనర్జీ. ప్రోగ్రాం కన్వీనర్లు ముక్తీశ్వర సయ్యద్, శివశంకర్, డాక్టర్ మురళి, విద్యార్థులు బోధన బోధనేతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై శ్రీకాంత్



**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని నర్సంపేట్ రోడ్ శివ కన్సల్‌టెన్సీ యజమాని పేర్ల సాంబయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహాఅన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంతేజార్‌గంజ్ ఎస్సై పోగుల శ్రీకాంత్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి అన్నదానం చేయడం జరిగింది. వీరితోపాటు కార్యక్రమంలో ఎండీ మున్నా, చింతల శ్రీను, చింతల పవన్, ఆటోయూనియన్ ప్రెసిడెంట్ కఠాకూర్ భాస్కర్, నిమ్మల సుధాకర్, కాల్వకుంట్ల శ్రీకాంత్, చక్రిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరూరి విశాల్ జన్మదిన వేడుకలు

## మల్లన్న ఆలయంలో పూజలు..

### వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన టిఆర్ఎస్ నాయకులు



**ఐనవోలు, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ చైర్మన్ ఆరూరి విశాల్ జన్మదిన వేడుకలను మంగళవారం టిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మల్లన్న ఆలయంలో విశాల్ పేరుపై పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పున్నేలు క్రాస్ రోడ్డు వద్ద కనకదుర్గ వృద్ధాశ్రమంలో టిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జీ గూబ అరుణ ఆధ్వర్యంలో వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విశాల్‌కు జన ్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్ అలీ, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, రైసస కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, సర్పంచ్ కత్తి దేవేందర్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, నాయకులు కొమురయ్య, కొత్తూరి మధుకర్, అబా ్బస్‌అలీ, భాస్కర్, పల్లకొండ సురేష్, మరుపట్ల నరేష్, అనిల్, పరమేష్, కంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా అంబర్ ప్యాకెట్ల పట్టివేత

**ఐనవోలు, ప్రభాతవార్త**

ప్రభుత్వ నిషేధిత గుట్కా అంబర్ ప్యాకెట్లను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పున్నేలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుట్కా అంబర్ ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు పక్క సమాచారం వచ్చింది. అట్టి వ్యక్తి ఇంట్లో సిబ్బందితో కలిసి సోదాలు చేయగా రూ.4500 విలువ గల గుట్కా అంబర్ ప్యాకెట్లు లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జనగామ వార్త



## సంత్‌సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

**పాలకుర్తి, సెప్టెంబరు 6, (ప్రభాతవార్త):**
సంత్‌సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ భూక్య రవిరాథోడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల కమిటీ అధికారి జరుపుల బూనాయక్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని టీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లోని గిరిజన ప్రజాప్రతినిధులు గిరిజన నాయకులతో కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా బానోతు మహేందర్, శ్రీనునాయక్, ప్రధాన కారదర్శిగా డి.రాంసింగ్‌నాయక్, సంయుక్తకార్యదర్శిగా బాలాజీనాయక్, ప్రచార కార్యదర్శిగా వెంకట్‌నాయక్, కోశాధికారిగా లావుడ్య మల్లునాయక్‌లతోపాటు కమిటీ సభ్యులుగా లకావత్‌సురేష్‌నాయక్, భూక్య వెంకట్, ధరావత్ అనిల్, గుగులోతు జీవన్, ఆంబోతు రాజు, భూక్య సురేష్, గుగులోతు చిన్ననాయక్‌లను ఎన్నుకున్నామని తెలిపారు. సమావేశంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, మాజీ ఎంపీపీ దల్జీత్‌కౌర్ లావుడ్యా, దేవేందర్‌నాయక్ పాల్గొన్నారు.

## దళిత సమస్యలను పరిష్కరించాలి

**పాలకుర్తి, సెప్టెంబరు 6, (ప్రభాతవార్త):**
మండలంలోని మంచుప్పుల గ్రామ దళితుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు అబ్బాస్ అన్నారు.



మంగళవారం మంచుప్పుల దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామంలోని ఇండ్లులేని దళితులు డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో ఉంటే వారిని ఖాళీ చేయించాలని చూడడం తగదన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లల్లో ఉంటున్న దళితులందరికి పట్టాసర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు సింగారపు రమేష్, బొట్ల శేఖర్, చిట్యాలసోమన్న, సోమసత్యం, కాకర్ల రమేష్, వెంకన్న, సోమయ్య, సోమన్న, బాబు, పద్మ, రేణుక, చంద్రమ్మ, భిక్షపతి, చంద్రయ్య పాల్గొన్నారు.

## బాలసదనంలోని పిల్లలకు మెడికల్ హెల్త్‌చెకప్

**జనగామ, సెప్టెంబరు 6, (ప్రభాతవార్త):**
జిల్లా బాలల పరిరక్షణ విభాగం జనగామ వారి ఆధ్వర్యంలో బాలసదనంలోని 38మంది పిల్లలకు రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో భాగంగా పిల్లలందరికి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మెడికల్ హెల్త్ చెకప్ నిర్వహించారు. శిబిరంలో పిల్లలందరికి కూడా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా డాక్టర్ శరత్‌కుమార్ వారి మెడికల్ టీం ఆధ్వర్యంలో హెచ్‌బి టెస్ట్‌లతోపాటు పోషకాహారం, రక్తహీనత నివారణ, హ్యాండ్‌వాష్ టెక్నిక్స్, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై పిల్లలకు, బాలసదనంలోని సిబ్బందికి అవగాహన కల్పించారు. పిల్లలందరికి అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం అధికారి రవికాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్నరాణి, సీడబ్ల్యూసీ మెంబర్ కవిత బాలసదనం సూపరింటెండెంట్ వేరొనిక, మెడికల్ టీం ఏఎన్ఎం, ఆశ, పిల్లలు పాల్గొన్నారు.



# చదువుతోపాటు సంస్కృతిసాంప్రదాయాలను బోధించాలి

**జనగామ టౌన్, సెప్టెంబరు 6, (ప్రభాతవార్త):**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు ఎలికట్టె నరేందర్‌గౌడ్ అధ్యక్షత వహించగా 320ఎఫ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ లయన్ కుర్రెముల యాదగిరిగౌడ్, ఎల్‌ఓసిఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరాం శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అన్నిరంగాల కన్నా ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమమైనదన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను చిన్నతనం నుంచే బోధించాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజానికి భావిభారత పౌరులను అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క ఉపాధ్యాయునిపై ఉన్నదని, ఈసందర్భంగా వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జనగామ, లింగాలఘణపురం, రఘునాథపల్లి మండలాలకు చెందిన పలు ప్రభుత్వ ఉపాధ్యాయులు కాసర్ల పరశురాములు, దూడల రమేష్, మాచర్ల ప్రభాకర్, కృష్ణమూర్తి, విజయ్‌లను శాలువాతో సత్కరించారు.

**- 17వార్డులో ఉపాధ్యాయులకు సన్మానం..:**
గురుపూజోత్సవం సందర్భంగా సోమవారం 17వ వార్డులోని 13మంది ఉపాధ్యాయులకు గణేష్ మండపం వద్ద వార్డుకౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ రష్మీ, ఉత్సవ కమిటీ సభ్యులు దుబ్బాకనర్సింహారెడ్డి, గూడ లక్ష్మారెడ్డి, కోటయ్య, మనోహర్, చలపతి, భాస్కర్,నవీన్, మహేందర్, సన్నీ, మనితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## సహజ సంపద ఇసుకను కాపాడుకుందాం

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6, (ప్రభాతవార్త):**
స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని వైస్‌ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని తాటికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చల్ల ఉమ సుధీర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈసభకు వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి, తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాల నిర్వహణ, కరోనా జాగ్రత్తలు, హరితహారం మొక్కలసంరక్షణ మొదలగు అంశాలపై చర్చించడం సభ ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే గ్రామపంచాయతీ సహజ వనరుల సంరక్షణలో భాగంగా ఇసుకను రక్షించుటలో కఠిన నిర్ణయాలు తీసుకొని ఇసుకను సంరక్షించడం జరుగుతుందన్నారు. ఇసుకను భవిష్యత్ తరాలకు గ్రామంలోఅందుబాటులో ఉండడానికి సర్పంచ్ వార్డుసభ్యులు, ప్రజలు, యూత్‌సహకారంతో ఇసుకను కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు. కొత్తపెన్షన్లు, ఇండ్లు, రానివారికి, దళితబంధు, సీసీరోడ్లు వంటి పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలన్నారు. గ్రామసభలో ఎమ్మెల్యేకు సర్పంచ్, వైస్‌ఎంపీపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు రొయ్యల కనకయ్య, ఉమ్మగోని రమరాజు, మారపాక పద్మ, చల్లనర్సింహారెడ్డి, దామెర ఉపేంద్ర, మహ్మద గౌస్, రాజయ్య, లావణ్య, రమేష్, కో-ఆప్షన్ సభ్యులు ఐలోని మల్లేశం, బేతిమంజుల, గ్రామశాఖ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జెల్లెల శేఖర్, లైన్‌మెన్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడికి ఎంపీపీ నాగజ్యోతి ప్రత్యేక పూజలు

**బచ్చన్నపేట, సెప్టెంబరు 6, (ప్రభాతవార్త):**
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలోని కట్కూరు గ్రామంలో కట్కూరు గ్రామపంచాయతీ వద్ద కేడీవైఏ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు కేడీవైఏ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బచ్చన్నపేట, సెప్టెంబరు 6, (ప్రభాతవార్త):**
మండలకేంద్రానికి చెందిన జంజిరాల కిషన్‌కు రూ.18వేలు, వేముల వాణి నాగరాజుకు రూ.15వేల విలువైన చెక్కులను బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి బాధితులకు వారి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, టీఆర్ఎస్‌పార్టీ మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, తెరాస పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్లనరేందర్, వల్లద్రి జితేందర్‌రెడ్డి, రామదాసు, బాలరాజు, కర్ణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ పడిగల కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.





## దళిత బంధు పథకంతో దళితుల జీవితాలలో వెలుగులు

### -- మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు

**జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):**
దళితులు జీవితాలలో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకాన్ని సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల లత ప్రభాకర్ ( ప్రభు ) దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేసుకున్న ప్రభు రైస్ డిపోను మంగళవారం జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ పక్కన ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు మాట్లాడుతూ.... గత 75 సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు దళితుల అభివృద్ధి గురించి ఏ ఒక్క రోజున ఆలోచించలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సిఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని దళిత బంధు పథకాన్ని రూపొందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు బండి రవీందర్, గంగారపు ప్రదీప్, టిఆర్ఎస్ నాయకులు అంబాల రాజు, గుల్లి రవి, బండారి ప్రశాంత్, ఇనుగాల సతీష్, ఎండి. బషీర్, శంకర్, సురేష్, మధునయ్య పాల్గొన్నారు.



# అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలి

-మహముత్తారం ఎస్ఐ జె.రమేష్

-స్తంభంపల్లి(పీకే) గ్రామంలో కార్డెన్ సర్చ్



**మహముత్తారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
గ్రామాల్లో అనుమానిత, నూతన వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మహముత్తారం ఎస్ఐ జె.రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని స్తంభంపల్లి(పీకే) గ్రామంలో ఎస్ఐ జె.రమేష్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అదేవిధంగా కోనంపేట వాటర్ గ్రిడ్ వద్ద వచ్చిపోయే వాహనాలను నిలువరించి తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలను సరి చూడడంతో పాటు ఎవరెవరూ ఎక్కడి నుండి వస్తున్నారో ఆరా తీశారు. కార్డెన్ సర్చ్‌లో భాగంగా స్తంభంపల్లి(పీకే) గ్రామంలోని ప్రతి ఇంటిని సోదా నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి పూర్తి వివారలను సేకరించారు. అనంతరం గ్రామ కూడలిలో గ్రామస్థులతో సమావేశమై మాట్లాడారు. మావోల కదలికలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని, కావున అటవీ గ్రామాల్లో మావోయిస్టుల ప్రలోభాలకు తలొగ్గి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు పాల్పడవద్దని, సన్మార్గంలో నడచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని, మండలంలో ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ వెంట సిఆర్‌పిఎఫ్ డిఎస్‌పి మంజుల, సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.






## టిటిసి జిల్లా అధ్యక్షునిగా దుప్పటి ప్రవీణ్

**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



ట్రూ టీచర్స్ కోయిలేషన్(టిటిసి)కి సంబంధించి జయశంకర్ భూపాల పల్లి జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు సంస్థ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభుత్వ ఉపాధ్యాయులు కొలుగూరి మోహన్ తెలిపారు. 'స్టూడెంట్స్ ఫస్ట్' అనే నినాదంతో ఏర్పడి ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలలు, కళశాలల్లో, విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని వ్యక్తిగత శ్రద్ధతో ముందుకు నడిపిస్తూ విద్యార్థినీ, విద్యార్థులందరినీ విద్యావంతులుగా తీర్చిదిద్దడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. అంతేగాక అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయ, అధ్యాపకులందరూ సంస్థలో భాగస్వామయ్యన అవుతూ విద్యార్థుల వెన్నంటి ఉంటూ వారికి ఒక గైడ్‌గా, ఫిలాసఫర్‌గా కొనసాగాలని మోహన్ తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలోని విద్యాసంస్థల్లో సంస్థ ద్వారా పోటీలను నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారని తెలిపారు. కాగా టిటిసి జిల్లా అధ్యక్షునిగా దుప్పటి ప్రవీణ్, ఉపాధ్యక్షునిగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజకుమార్, ప్రధాన కార్యదర్శిగా మోడల్ పాఠశాల టీచర్ అశోక్, సహాయ కార్యదర్శిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు రచయిత పసుల శంకర్, మహిళా కార్యదర్శిగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సంధ్య, కోశాధికారిగా ఉపాధ్యాయుడు సునీల్ చంద్ర, సభ్యులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అలబోని శ్రీకాంత్, సుమన్, పరమేశ్వర్ తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



## ఆసరా ఫెన్షన్ కార్డుల పంపిణీ

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
మండలంలోని కొండంపేట, దుబ్బపేట గ్రామాల్లో మంగళవారం ఆసరా నూతన ఫెన్షన్ లబ్ధిదారులకు సర్పంచ్‌లు అడ్డూరి కుమార స్వామి, దుబ్బపేట సర్పంచ్ ప్రమీల ఫెన్షన్ ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్, కొడంపేట ఉపసర్పంచ్ రాజశ్రీ, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
మండలంలోని తాడిచర్ల, మల్లారం, రుద్రారం గ్రామాల్లో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహాలకు మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారివెంట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మల్కా మోహన్ రావు, నాయకులు సభావత్ నాగరాజు, షేక్ చాంద్ పాషా, అంగజాల సంజీవ్, గానవేన రాజయ్య, నిఖిల్, లింగన్నపేట అశోక్, దేనవేన దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల అలంకరణలో బొజ్జ గణపయ్య

-ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తజనం



**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
గణపతి నవరాత్రి ఉత్సవాలు మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకున్నాయి. వాడవాడలో కొలువు దీరిన గణపయ్యలు తీరొక్క నైవేద్యాలతో పలు రకాల అలంకరణలతో ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో కూరగాయాల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చిన బొజ్జ గణపయ్య కీ.శే తోట శంకరయ్య జ్ఞాపకార్థంతో తన కుమారుడు తోట సురేష్(ఎన్ఆర్ఐ) ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు వివిధ అలంకరణతో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకుంటున్నాడు. మంగళవారం వివిధ కూరగాయాలు, టమాట, వంకాయ,సోరకాయ, బీరకాయ, మిర్చి ఆలుగడ్డ, ముళ్లకాయ, నిమ్మకాయలతో పాటు ఆకు కూరలు తోటకూర, గోంగూర, పాలకూరలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా తరలివచ్చిన భక్తులు గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి వేడుకుంటున్నారు.

## ఎస్ఎస్‌వీఎం హెచ్ఎంకు ఉత్తమ టీచర్ పురస్కారం



**మహదేవపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారంలోని ఎస్ఎస్‌వీఎం విద్యా సంస్థల వ్యవస్థాపకుడు సుభాష్ చంద్రబోస్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి గురుపూజోత్సం 2022 కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఎస్ఎస్‌వీఎం విద్యాసంస్థ 2006 సంవత్సర ంలో సుభాష్ చంద్రబోస్ వ్యవస్థాపకులుగా సుమారు 60మంది స్టూడెంట్స్‌తో తెలుగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ప్రారంభించారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ స్టూడెంట్స్ ప్రగతికి సోపనాలు వేస్తున్నారు. 18సంవత్సరాలుగా స్కూల్‌లో చదువుకున్న స్టూడెంట్స్ ఎందరో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటి పరీక్షలలో ఉన్నత ర్యాంకులను సాధించి ప్రగతిని పొందారని తెలిపారు. కాగా వారు 2022గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనందున పలువురు అభినందించారు.

## విఆర్ఏల హామీల పట్ల చిన్న చూపు

-22మంది విఆర్ఏలు మరణించిన స్పందన లేదు

-విఆర్ఏల జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్

**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



విఆర్ఏల హామీల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విఆర్ఏల జిల్లా జాక్ కో-చైర్మన్ బందెల జితేందర్ అన్నారు. విఆర్ఏలు చేపట్టిన నిరవధిక దీక్ష మంగళవారంకు 44వ రోజుకు చేరుకుంది. విఆర్ఏల పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏలు 22మంది బెంగతో మరణించారని అన్నారు. వెంటనే విఆర్ఏల సమస్యలు పరిష్కరించి వారికి జీవనగమనం చూపాలన్నారు. లేని యెడల ప్రగతి భవన్ అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా జాక్ కో-కన్వీనర్ బొద్దు సతీష్, మండల చైర్మన్ పట్టి లక్ష్మయ్య,తదితర విఆర్ఏలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**మహముత్తారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



మహముత్తారం మండల కేంద్రానికి చెందిన వేముల రాజు కరోనాతో చికిత్స పొందుతూ మరణించాడు. కాగా అందుకు సంబంధించిన వైద్య ఖర్చుల వివరాలతో సిఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకోగా రూ.60వేలు మంజూరయ్యాయి. దీంతో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు అట్టి చెక్కును స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శారద, ఉప సర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రీ గార్డులు తొలగిస్తే చర్యలు తప్పవు

-కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు ఏర్పాటు చేసిన ట్రీ గార్డులను ఎవరైనా తొలగించిన లేదా దొంగిలించిన కఠిన చర్యలు తప్పవని కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ మంగళవారం ప్రకటనలో హెచ్చరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాలుష్యాన్ని నివారించడం మొక్కల పెంపకం వల్ల సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ట్రీ గార్డులను ఎవరైనా తొలగించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తెరాసలో పలువురి చేరిక

### -పార్టీలోకి స్వాగతించిన జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్



**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని చింతకాని గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యుడు చకినాల తిరుపతి, సీనీయర్ నాయకులు ఆత్కూరి సారయ్యాలు జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈసందర్భంగా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో పుట్ట మధు నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి మరెవ్వరితో సాధ్యపడదని ప్రజలు తెలుసుకున్నారన్నారు. ఇందుకు గాను పార్టీలో చేరికలే నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో చింతకాని ఉప సర్పంచ్ అమృత-సంతోష్, గ్రామశాఖ అధ్యక్షుడు పొట్ట బానయ్య, కాటారపు రాజమౌళి, వార్డు సభ్యులు, మండల కోశాధికారి ఆత్కూరి బాలరాజు, యూత్ నాయకులు చకినాల ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పండుటాకులకు చేయూతనిస్తున్న 'ఆసరా'

### -గ్రామాల్లో ఫెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

**మహముత్తారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని ములుగుపల్లి, జీలపల్లి గ్రామాల్లో మంజూరైన ఆసరా ఫెన్షన్ కార్డులను లబ్దిదారులకు సర్పంచ్‌లు దూలం మల్లయ్య గౌడ్, కొడపర్తి మల్లిక-సత్యనారాయణ మంగళవారం అందజేశారు. అలసిసొలసిన వయస్సులో తెలంగాణ సర్కార్ అందజేసే ఆసరా ఎంతో ధైర్యం కల్పిస్తుందని పలువురు లబ్దిదారులు సంబుర పడుతూ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ కోడి అర్జయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, ఉపసర్పంచ్ దయ్యాల మీన, వార్డు సభ్యులు చిర్ర లీలాదేవి, పెద్దల సువర్ణ, కో-ఆప్షన్ పెండ్యాల సాంభయ్య, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, స్వప్న, రాజసమ్మక్క, గ్రామ ప్రజలు, మహిళలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్నాభోజన బిల్లులు వెంటనే చెల్లించాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నాభోజన బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఎఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేసారు. మండలంలో మ ధ్యాహ్నాభోజన బిల్లుల బకాయిల వివరాలు సేకరించేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మం గళవారం కేసముద్రం స్టేషన్, విలేజి ఉన్నతపాఠశాలలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరు మాసాలుగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారని, అప్పులు తెచ్చి అన్నం వండి పెడుతున్నారని అన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్నాభోజన ఏజెన్సీలకు చెల్లింపులు చేయాలని విజ్ఞప్తి చేసారు. కట్టెల పోయిలపై వంట ఇబ్బందికరంగా ఉన్నందున్న అన్ని పాఠశాలలకు ఉచితంగా గ్యాస్ అందజేయాలని కోరారు. మధ్యాహ్నాభోజన కార్మికుల సమస్యల సాధన కొరకు తమ సంస్థ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బుజ్జి, లావణ్య, శిరీష, జ్యోతి, వినోద, సారమ్మ, జ్యోత్స్న పాల్గొన్నారు.

## గురుకులాలపై నిర్లక్ష్య దోరణి




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త**

పాఠశాలలు తమ సంక్షేమ గురుకులాలపై ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుందని ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య సమావేశం మార్త నాగరాజు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం వసతీగృహాల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రాథమిక పాఠశాల మొదలుకొని ఉన్నత విద్య వరకు పర్యవేక్షణ లోపించిందన్నారు. దీని ఫలితంగానే గత కొద్ది రోజులుగా ఫుడ్ పాయిజన్ జరిగిన విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకోలు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో గూడ సాయిరాం, శ్యాం, అనిల్, బిందుసాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాషికాల సాయమ్మ కుటుంబ సభ్యులను ఆ గ్రామ యంగ్ ఇండియా సేవా సమితి ప్రతినిధు లు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సేవాసమితి ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు భూక్య మంగీలాల్, సెగ్నమ్ కృష్ణ, మైదం రాజు, సునీల్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన విద్యుత్ ఎడిఇ

**గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

గూడూరు విద్యుత్ సబ్‌డివిజన్ ఎడిఇగా బదిలీపై వచ్చిన కవిత మంగళవారం భాధ్యతలు చేపట్టారు. గత సంవత్సరమే గూడూరును ఎన్‌పిడిసిఎల్ సబ్‌డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయగా రెగ్యులర్ అధికారిని నియమించకపోవడంతో కేసము ద్రం ఎడిఇ ఇంచార్జిగా వ్యవహరిం చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఇక్కడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయలేదు. కాగా ఇటీవల ఎన్‌పిడిసిఎల్ అధికారులు చేపట్టిన బదిలీల ప్రక్రియలో గూడూరు ఎడిఇగా కవిత బదిలీపై వచ్చారు. కాగా ప్రస్తుతం విద్యుత్ గూడూరు సెక్షన్ కార్యాలయం నిర్వహి స్తున్న భవనంలోనే ఎడిఇ కార్యాలయం కూడా నిర్వహించనున్నట్లు తెలిసింది. గూడూరు సబ్‌డివిజన్ పరిధిలో గూడూ రు, కొత్తగూడ, గంగారం మండలాలు వస్తాయని, ఆయా మండలాల వినియోగ దారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఎఇ ప్రణీత్ కోరారు.

## న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళన

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



న్యాయం చేయాలంటూ మృతుడి బందువులు ఆందోళన చేపట్టిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం రాత్రి నెలకొంది. మండలం లోని పుల్లయ్యబోడు గ్రామ శివారు లింగ్యతండాకు చెందికు భూక్య విహాన్ అనే బాలుడు ఎంజిఎంలో ఆకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ బాలుడు చెన్నారావుపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో హాస్టల్లో ఉంటూ మూడో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో జరిగిన ప్రమాధంలో గాయపడ్డాడని వారి నిర్లక్ష్యం మూలంగానే ఇలా జరిగిందంటూ బందువులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక పాఠశాల సమీపంలో బాలుడు బందువులు, కుటుంబ సభ్యులు ఆందళనకు సిద్దమయ్యారు. కుటుంబానికి న్యాయం చేయాలంటూ వారు బైఠాయించేందుకు సిద్దం కాగా విషయం తెలుసుకున్న నెక్కొండ సిఐ హతీరామ్ ఎస్ఐలు మహేందర్, రవీందర్ సిబ్బందితో పాఠశాల వద్దకు చేరుకున్నారు. పోలీసులకు ఆందోళన కారులకు కొంత సేపు వాగ్వివాదం నెలకొంది. కాగా పాఠశాల యాజమాన్యం నుండి తగిన సహాయం అందించి న్యాయం జరిగేలా చూస్తామని వారికి హామి ఇవ్వడంతో వారు ఆందోళన విరమించి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్యబోడు గ్రామ సర్పంచ్ బోడ సమ్మునాయక్, తండావాసులు బోడ సుమన్, భూక్య సురేష్, ఈర్య, రవికుమార్ తదితరులు ఉన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్త్రనామ పారాయణం

**నర్సంపేట, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త**

పట్టణంలోని ఎంఎఆర్ టీచర్స్ కాలనీ నవరాత్రి ఉత్సవ గణపతిదేవుడి మండపంలో పూజాదికాళ్లలో భాగంగా జిస్టి గుమ్మడికాయ సోదశోపాచార పూజ అనంతరం వికాస తరంగణి నర్సంపేట శాఖ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో మహిళా భక్తులచే శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, ఉచితంగా పారాయణ పుస్తకాలు పరిచయ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా మహిళలు చిన్నజీయర్ చేపట్టిన సేవా కార్యక్రమంలో మేము అందరం సభ్యులుగా చేరి భగవత్ సేవలో ముందు ఉంటాం అని చెప్పారు. అనంతరం అర్చకులు రంగనాథ్, వికాస తరంగాణి కన్వీనర్ డా.ఉషారాణి అధ్యక్షుడు ఎంవి కృష్ణయతపతి శ్రీధర్, చంద్రశేఖర్ పాల్గొనగా వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.



# గిరిజన సంక్షేమంలో ప్రైవేట్ వ్యక్తుల రాజ్యం

**- అర్హత లేనివారికి ఉద్యోగంలో నియామకాలు**

**- కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అధికారులు**

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాల ప్రకారం తెలంగాణ గిరిజన గురుకులాల సంస్థతో పాటు ఏకలవ్య గురుకుల పాఠశాలలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కళాశాలలో అర్హులైన అభ్యర్థుల నుండి గత కొద్దిరోజుల క్రితం ధరఖాస్తులు తీసుకున్నారు. ఇందులో అర్హులైన వారికి కళాశాలలో ఉద్యోగావకాశాలు కల్పించకుండా కనీసం ధరఖాస్తులు చేసుకోని వ్యక్తులకు నియామకాలు చేపట్టారు. దీంతో అర్హత కలిగిన అభ్యర్థులు పలుమార్లు సంబంధిత అధికారి అయిను ఆర్సీవో రాజ్యలక్ష్మిని అవకతవకలు ఎందుకు జరిగాయని న్యాయంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు ఉదో ్యగావకాశాలు కల్పించాలని విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని మోసపోయిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల కళాశాల ముందు సంఘాల నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అన్యాయం జరిగిన అభ్యర్థులు నాగేశ్వరరావుతో పాటు భిక్షపతి, మరికొంతమంది మాట్లాడుతూ మెరిట్ ప్రకారం నియామకాలు చేపట్టకుండా ఆర్సీవో రాజ్యలక్ష్మి ప్రైవేట్ వ్యక్తులను నియమించుకొని వారి ద్వారా ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికే అర్హత లేకున్నప్పటికీ ఉద్యోగాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇందులో తెలుగు ఉద్యోగానికి రవి, శిల్ప, చందు అర్హత ఉన్నప్పటికీ పుష్పవతి, విక్రమ్ కుమార్‌లకు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. గతంలో జిల్లా కలెక్టర్ ఎలాంటి అవకతవకలు జరగకుండా సంక్షేమ శాఖ ఉత్తర్వుల ప్రకారం నియామకాలు చేపట్టాలని ఆదేశాలున్నప్పటికీ అందుకు భిన్నంగా సంక్షేమ శాఖాధికారులు ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారని వీటిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బాధ్యులైన అభ్యర్థులతో పాటు, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్, మనోహర్, తదితరులు ఉన్నారు.




# ఎమ్మెల్యే రెడ్యా వర్సెస్ మంత్రి సత్యవతి

**- టీఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గ విభేధాలు**

**- నిన్న మంత్రివర్గం నేడు ఎమ్మెల్యే వర్గం ఒకరిపై ఒకరు ఆరోపణలు**

*కురవి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

డోర్నకల్ నియోజక వర్గ పరిధిలోని కురవి మండలంలో టీఆర్ఎస్ పార్టీలో వర్గ విభేధాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. గతంలో అధికారికంగా జరిగిన సమావేశాలకు రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ వర్గానికి చెందిన జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వకపోవడంతో స్వయంగా జెడ్పీటీసి అధికారుల వద్దకు వెళ్లి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని అడగడం జరిగింది. ఇదే క్రమంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ అధికారులను నిందించడమే కాకుండా ఒకే పార్టీలో ఉండి మమ్మల్ని కూడా నిందించడం సరికాదని, ఇలాంటి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీంతో అధికార పార్టీ టీఆర్ఎస్‌లోని రెండు వర్గాలకు చెందిన నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం పట్ల సొంత పార్టీ కార్యకర్తలు ప్రజలు అయోమయంలో పడుతున్నారు. మంత్రి, ఎమ్మెల్యే మధ్య వర్గ విబేధాలు ఇప్పుడు కొత్తేమి కావు. గతంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ కాంగ్రెస్‌లో ఉండగా మంత్రి సత్యవతి టిడిపిలో ఉన్నప్పటి నుండే డోర్నకల్ నియోజక వర్గంలో రెండు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా ఉన్నది. అయితే మారిన రాజకీయాలలో భాగంగా ఇద్దరు నేతలు ఒకే పార్టీలో ఉండడంతో వర్గ విబేధాలకు మరింత ఆజ్యం పోసినట్లవుతుంది. ఇది ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో ఎటువైపు దారి తీస్తుందోనని నాయకులు, ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

# విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలి

*మరిపెడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని న్యాయవాది రావుల రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని



రాంపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి అధ్యక్షతన 75వ స్వతంత్ర వజ్రోత్సవంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను డిక్షనరీలను, పరీక్షా ప్యాడ్‌లను అందచేశారు. అదే విధంగా క్రికెట్ కిట్లను రామసహాయం మహిపాల్ రెడ్డి, పది కుర్చీలను రావుల రఘురాం రెడ్డి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య నర్సింహారెడ్డి, ఎంపీటీసి గుమ్ము నరేష్, పంచాయితీ కార్యదర్శి ఉమేష్ చంద్ర, ఉపాధ్యాయులు రవి, శ్యామ్, ప్రకాష్, రమాదేవి, సారయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టులకు సన్మానం

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

ఉత్తమ జర్నలిస్టులు పసుపులేటి వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, కల్లూరి ప్రభాకర్, బర్తపురం వెంకన్న, ఆకుల నవీన్‌లను మంగళవారం జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవీ క్లబ్ వ్యవస్థాపకులు వివన్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు వేమిశెట్టి వేణుమాధవ్, వేమిశెట్టి కిషోర్ బాబు, కొండ్లె వెంకటేశ్వర్లు, వేమిశెట్టి కిరణ్ కుమార్, కొత్త సోమన్న, గెల్లి మురళి, బొడ్ల కామేశ్వరరావు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, రామ్మూర్తి, నర్సింహారావు, వెంకట్, లక్ష్మీకాంతారావు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

18 సం॥లు నిండినవారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మంగళవారం జిల్లా కేంద్రంలోని మండల సమైఖ్య కార్యాలయంలో అధికారులు గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సమైఖ్య, వివోఏలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఏపిఎం తిలక్, నాగిరెడ్డి, రమాదేవి, ధనుంజయ, ఎం. సుమలత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# దసరా సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం**

*చిన్నగూడూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు



చేపట్టి జివో నెం. 317 సమస్యను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. మంగళవారం మండలంలోని గుండంరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను కూడా నాలుగేళ్లయినా అమలుకాకపోవడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టి, విద్యావాలంటీర్లను నియమించి సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్లాష్ట రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు వెంపటి విజయ్ కుమార్, సామ సత్యం, ఉన్నారు.

# ఆటోమెటిక్ స్టార్టింగ్ మిషన్‌తో విద్యుత్‌కు అంతరాయం

**- ఏఈ జయప్రకాష్ నారాయణ**

*కురవి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



రైతులు తమ పంట పొలాలకు ఆటోమెటిక్ స్టార్టింగ్ మిషన్‌ను అమర్చుకోవడం ద్వారా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడడంతో పాటు ట్రాన్స్ ఫార్మర్లు దగ్ధమవుతున్నాయని సీరోలు ఏఈ జయప్రకాష్ నారాయణ అన్నారు. మంగళవారం మండలం లోని కాంపల్లి, సీరోలు శివారు తండాలలో రైతుల వ్యవసాయ భూముల వద్ద ఆటోమెటిక్ స్టార్టింగ్ మిషన్‌ను అమర్చుకున్న రైతుల మీటర్లను తొలగించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆటోమెటిక్ స్టార్టింగ్ మిషన్‌తో వాడడం ద్వారా విద్యుత్‌కు అంతరా యం ఏర్పడడంతో పాటు ట్రాన్స్ ఫార్మర్లు దగ్ధమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా సీరోలు పరిధిలోని రైతులు అమర్చుకున్న ఆటోమెటిక్ స్టార్టింగ్ మిషన్లను తొలగించాలని లేనట్లయితే రైతులపై చర్యలు తీసుకుంటామని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్ పెక్టర్ జితేందర్, లైన్‌మెన్ శ్రీనివాస్, జెఎల్ఎం రాజేష్, నాగరాజు, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు ఆధార్ తప్పనిసరి

*కురవి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

18 సం॥లు నిండిన యువత ఓటరు నమోదుతో పాటు ఆధార్ నెంబరును కూడా లింక్ చేయాలని ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి, తొర్రూరు ఆర్డీవో ఎల్. రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త ఓటు నమోదుతో పాటు ఓటరులో తప్పులను ఆన్‌లైన్ ద్వారా సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి, తహశీల్దార్ ఇమ్మాన్యుయల్, మండల ప్రత్యేకాధికారి రవీందర్, ఏపిఎం కిరణ్ కుమార్, సిసిలు, వివోఏలు, బిఎల్వోలు, తదితరులు పాల్గొనా న్నరు.

## అర్హులకు అందని అసరా

### ఎంపిడిఓను నిలదీసిన కాంగ్రేస్ నాయకులు

నర్సింహులపేట, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అసరా పెన్షన్ పథకం అర్హులకు అందడం లేదని మండల పంచాయతీ కార్యాలయాల్లో నిబంధనల ప్రకారం లబ్ధిదారుల నుండి ధరఖాస్తులు తీసుకున్నారు కానీ పెన్షన్ జాబితాలో మాత్రం అర్హుల పేర్లు లేవని కాంగ్రేస్ పార్టీ మండల నాయకులతో కలిసి డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ రామచంద్రునాయక్ ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డిని నిలదీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్న కుటుంబాల వారికి సైతం పెన్షన్ వస్తుందని,కానీ నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఎందుకు పెన్షన్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ రజనికాంత్‌రెడ్డి మద్యలో మాట్లాడుతూ..పెన్షన్‌లు కేవలం తెరాస పార్టీ వారికి మాత్రమే మంజూరౌతున్నాయని,కాంగ్రేస్ పార్టీ వారికి రావడం లేదని రామచంద్రునాయక్‌కు తెలుపడంతో మరోసారి ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డిని నిలదీశారు.రాబోవు రోజుల్లో తెరాస ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.అనంతరం విఅర్ఏలకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో స్ధానిక ఎంపిటీసి జినుకల రాధ,సర్పంచ్ సోమిరెడ్డి,ఉప సర్పంచ్ రాజేందర్,కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు ద స్రునాయక్,రమేష్‌నాయక్,గ్రామశాఖ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,దూరు యాకయ్య,పొన్నం శ్రీకాంత్,మంద సత్యం,సైదులు,చీర సతీష్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దవంగర,సెప్టెంబర్ 06,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి,నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి ఖుర్షిద్ ఆదేశిచారు.మంగళవారం మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధి బాలికల పాఠశాలను ఆకస్మీకంగా తనికీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పరిసరాలను పరిశీలించి,ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాగునీరు,తదితర వసతులు కల్పించాలని సూచించారు.విద్యార్థుల హాజరు శాతాన్ని,మధ్యాహ్న భోజనం,తదితర రికార్డులను ఆయన పరిశీలించారు.విద్యార్థులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో యంపివో జగదిశ్వర్,పంచాయితీ కార్యదర్శి వెంకన్న,పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మండల మహాసభను విజయవంతం చేయండి

నెల్లికుదురు, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

వ్యవసాయ కార్మీకసంఘం మండల మహాసభను విజయవ ంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మీకసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల వీరయ్య,జిల్లా నాయకులు పెరుమాండ్ల తిలక్‌బాబు పిలుపునిచ్చారు.మంగళవారం మండల మహాసభకు సంబందించిన కరపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2016వ్యవసాయ కార్మీకుల కనీసవేతన జివోను సవరించి పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచుతూ కొత్త జివోను విడుదల చేయాలని,బయ్యారం ఉక్కు పరిశ్రమను నెలకొల్పాలని,మల్యాలలో ఆగ్రికల్చరల్ యూనివర్సీటీ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పంచరాయి భూములను గుర్తించి పేదల సాగుకు,ఇండ్ల స్థలాలకు పంపిణీ చేయాలన్నారు.అర్హులైన వారందరికి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గణపురం ఎల్లయ్య,గడ్డం సత్తయ్య,వెంకన్న,ప్రమీల,హేమనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిభావం పెంపోందించుకోవాలి : ఎస్సై జితేందర్

నెల్లికుదురు, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు దేవునియేడల భక్తిభావంను పెంపొందించుకోవాలని స్ధానిక ఎస్సై పత్తిపాక జితేందర్ అన్నారు.మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవాలయ ఆవరణలో యువరత్న యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరా త్రోత్సవాల సందర్భంగామంగళవారం మహా అన్నధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్ధానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,మాజీ జడ్పిటీసి వెంకటేశ్వర్లు,వెన్నాకుల శ్రీనివాస్‌తో కలిసి అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్ధానిక వార్డు సభ్యులు వరిపెల్లి పూర్ణచందర్,అద ్యక్షులు వెంకటేష్,శ్రీశైలం,యాకయ్య,అశోక్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

పెద్దవంగర,సెప్టెంబర్ 06,ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయితీరాజ్ అండ్ ఆర్‌డబ్ల్యుఎస్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి పలు సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళాలని తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం నాయకులు తీసుకెళ్ళారు.ఈ మేరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దయాకర్ రావును మంగళవారం మార్యదపూర్వకంగా కలపి వినతి పనతిపత్రం అందజేశారు.వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కుమార్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి అందె యాకయ్య,మహాబూబాబాద్ జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్,ఎంటిపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మండల సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దవంగర,సెప్టెంబర్ 06,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ తులసి మండల సమైక్య కార్యాలయంలో



మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అధ్యక్షురాలిగా దంతాలపల్లి రేణుక , ఉపాధ్యాక్షురాలుగా కత్తుల ఉపేంద్ర, కార్యదర్శులుగా గుగులోతు భద్రమ్మ,దురుసోజు స్వాతి,సహాయ కార్యదర్శిగా భధావత్ విజయలను ఏకగ్రివంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపియం నరేంద్ర కుమార్,డిఎంజి రమేష్,సిసిలు సుజాత,పద్మమ్మ అకౌంటేంట్ ఆశలత,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### స్వచ్ఛ వారోత్సవాలలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాం



శాలలో స్వచ్ఛ వారోత్సవాలలో భాగంగా మంగళవారం పరిసరాల పరి శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి హాజరై స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంమ్మూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచడంతో ఎటువంటి వ్యాధులు, ఆరోగ్య సమస్యలు దరిచే రవని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్వచ్ఛ వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని విద్యారఉ్థలు, ఉపాధ్యాయులు సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే ప్రోగ్రాంను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన ములుగు ఎంపీపీ

**ములుగు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ గణపతి ఉత్సవ కమిటి గణేష్ మండపం వద్ద ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమం ఎంపీపీ తన స్వంత ఖర్చులతో జరిపించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ భూక్య మురళి, ఎంపీటీసీ పుష్ప సత్యనారాయణ, పంచోత్కుల పల్లి సర్పంచ్ రవీందర్, తెరాస నాయకులు అజారుద్దీన్, శరత్, వెంకటేశ్, అక్రం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూజలందుకుంటున్న గణపయ్యలు

## గూడూరులో 9న నిమజ్జనం

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహిస్తున్నారు. నిత్య పూజలు, అన్నదానాలతో గణపతి మండపాల వద్ద సందడి కొనసాతున్నది. ప్రతిరోజు బొజ్జ గణపయ్యను దర్శించుకొని మొక్కుకునే భక్తులతో ఉత్సవ ప్రాంగణాలు కళకళలాడుతున్నాయి. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గత నెల 31న మండల కేంద్రంతో పాటు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలు, తండాలు, గుడాలలో గణపయ్యలను వేదికలెక్కించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మైకుల శబ్దాలతో హోరెత్తిస్తున్నారు. మండలంలో మొత్తం 136 చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు లెక్క తేల్చారు. యువజన సంఘాలు, హిందూ ఉత్సవ సంస్థల ఆధ్వర్యంలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేసి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో నిర్వాహకులు అన్నదానాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నిర్వాహకులతో పాటు దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వద్దన చేస్తున్నారు. అదేవిధంగా దేవాలయాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద కూడా ఈ తంతును కొనసాగిస్తున్నారు. కాగా గతంలో మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపుకు సంబంధించి నిమజ్జన కార్యక్రమాలు మూడవ రోజు నుండే ప్రారంభమయ్యేవి. కాని ఈసారి నవరాత్రులు పూర్తి చేసిన తర్వాతనే నిమజ్జనం చేసే దిశగా నిర్వాహకులు ముందుకు పోతున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో ఈనెల 9న గణేష్ నిమజ్జన వేడుకలకు నిర్ణయించారు. నిమజ్జనానికి సంబంధించి పట్టణ శివారులోని పాకాల వాగు వంతెన వద్ద అందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రారంభించనున్నట్లు సర్పంచ్ రమేష్‌నాయక్ తెలిపారు. విద్యుద్దీపాలను ఏర్పాటు చేసి ఉత్సవ నిర్వాహకులకు నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. గూడూరుతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి గణేష్ విగ్రహాలను తరలించి ఇక్కడి పాకాలవాగులోనే నిమజ్జనం చేస్తారు. గత సంవత్సరం చెక్‌డ్యాం నిర్మాణం వల్ల వంతెన వద్ద వాగులో నీటి నిల్వ సామర్థ్యం ఎక్కువగానే ఉంది.



# మావోయిస్టు లీస్టు ప్రజల్లో ఉండకూడదు : డీఎస్పీ

### ప్రజల్లో మావోయిస్టుల పదం మాసిపోవాల్సిందే

### ఛత్తీస్‌ఘడ్,తెలంగాణ మావోయిస్టుల మధ్య వైరం

### తెలంగాణలో మావోయిస్టును రానివ్వం

### మావోయిస్టులో మా అనుచరులు ఉన్నారు

*కొత్తగూడ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదారణ కోల్పోయిన మావోయిస్టులు వారి మకాంను ఛత్తీస్‌ఘడ్‌కు మార్చారని మహబూబాబాద్ జిల్లా డీఎస్పీ పంతటి సదయ్య అన్నారు.మంగళవారం కొత్తగూడ పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలు మావోయిస్టులు లేకపోవడంవలన ప్రజలకు ప్రభుత్వం నుండి ఏమైన నిర్బంధం గాని,పోలీసులనుండి ఏమైన అన్యాయం గాని జరిగిందా ? 15 సంవత్సరాల క్రితం మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నప్పుడు అరాచకాలు సృష్టించారు డబ్బులు వసూలు చేస్తూ ఇవ్వని వారిని ఊచకోత కోశారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పోలీస్ పకడ్బంది వ్యూహాలలో ప్రజల సహకారంతో మావోయిస్టును తరిమికొట్టడం జరిగిందని అన్నారు.తెలంగాణలో ప్రజలు మద్దతు కోల్పోయిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్ బాట పట్టగా ఛత్తీస్‌ఘడ్ మావోయిస్టులకు మరియు తెలంగాణ మావోయిస్టులకు మధ్య వైరం ఏర్పడిందని అన్నారు.తెలంగాణ కోసం ఏర్పడిన మావోయిస్టు కమిటీలు ఛత్తీస్‌ఘడ్‌లో తలదాచుకోవడం వలన చత్తీస్‌ఘడ్ మావోయిస్టులకు ప్రమాదాలు పొంచిఉంటుందని వారి మధ్య వివాదం ఏర్పడిందని అన్నారు.తెలంగాణకు సంబందించిన మావోయిస్టులు వారి ఉనికిని చాటుకోవడానికి నాయకత్వం సురక్షితంగా ఉండి క్రింది క్యాడర్ మావోయిస్టులను పంపి మేము ఇంకా తెలంగాణలో ఉన్నామని ప్రజలకు తెల్పడానికి వారి ఉనికిని చాటుతూ క్రింది క్యాడర్‌లో మావోయిస్టుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.గత 15 సంవత్సరాల మావోయిస్టుల వలన ఒరిగింది ఏమిలేదని,15 సంవత్సరాలుగా ప్రజలు ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి సాదించుకొని పల్లెలన్నీ ప్రశాంతంగా ఉన్నాయి అని ఇప్పుడు సామాన్య ప్రజలకు మావోయిస్టులు ఏమాత్రం అవసరం లేదని అన్నారు.అయిన మావోయిస్టులు తమ ఉనికి కోసం తెలంగాణలో దిగువ మావోయిస్టు క్యాడర్‌ను ప్రవేశపెట్టి అక్కడక్కడ ఉన్న మనుషులను వాడుకుంటూ అడవుల్లో తిరుగుతూ తమ ఉనికి చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.కొత్తగూడ,గంగారం,గూడూరు,బయ్యారం ప్రజలు ఒక వేళ దిగువ స్థాయి మావోయిస్టులు వస్తే వారికి మావోయిస్టు పెద్ద క్యాడర్ సురక్షితంగా ఉండి మిమ్ముల్ని బలిపశువులుగాచేసి ఇక్కడికి పంపుతున్నారని అన్నారు.మీరు ప్రభుత్వం ముందు లొంగిపోండి అని హిత బోద చేసి ప్రజలకు మావోయిస్టు లేదు అనేసి ఏక కంఠంగా మావోయిస్టులకు తమ నిరసన వ్యక్తం తెలియజేయాల్సిందిగా కోరుచున్నామని అన్నారు.గత సంవత్సరం మావోయిస్టు ఆదినాయకత్వం(తెలంగాణకు సంబందించిన)సురక్షితంగా ఉండి దిగువ స్థాయి మావోయిస్టులను పంపించగా వారిలో దాదాపు పదిమంది మృతి చెందారని తెలిపారు.ఒకవేళ మావోయిస్టులు మీగ్రామంలో గాని,సమీపఅడవుల్లో సంచరించినట్లైతే పోలీసులకు సమాచారం ఇచ్చి మాకు సహకరించవల్సిందిగా ప్రజలను కోరారు.అలాగే ఎవరైన తెల్సి తెలియక మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రజలకు హెచ్చరించారు.మావోయిస్టులకు ప్రజల రాజకీయ నాయకులు భయపడవల్సిన అవసరం లేదని,మహబూబాబాద్ జిల్లా పోలీసులైన మీము మీయొక్క ప్రాణాలకు మా ప్రాణాలు అడ్డువేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు.నక్సలైట్ ఖ్యాక్ అనేనినాదంతో ప్రజలు మా అభివృద్ధిని మీము చేసుకుంటామని ప్రజల లీస్టులో మావోయిసు ఉండవద్దని,ప్రజల్లో మావోయిస్టు అనే పదం మాసిపోవాలని వారిని తరిమి కొట్టవల్సిందిగా ప్రజలకు తెలిపారు.ఆయన వెంట గూడూరు సిఐ యాసిన్,కొత్తగూడ ఎస్సై నగేష్,గంగారం ఎస్సై ఉపేందర్ ఉన్నారు.




## నవరాత్రులు ముగిసిన తర్వాతనే నిమజ్జనం

*కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి వార, తిథి నియమాలు లేవని, నవరాత్రులు ముగిసిన తర్వాతనే అది ఏరోజైనా విగ్రహాలను నిమజ్జనం చేయాలని మండల కేంద్రానికి చెందిన పూజారి గుడి అనంతరామయ్యశర్మ స్పష్టం చేసారు. ఈసారి గణేష్ నిమజ్జన వేడుకకు సంబంధించి ఇటీవల పలు అపోహలు, సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అనంతరామశర్మ వాటిని నివృత్తిని చేస్తూ మండల ప్రజలకు తెలియజేసారు. గణేష్ నవరాత్రి వేడుకలనుపురస్కరించుకొని కలశస్థాపన చేసిన రోజు నుండి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి నవరాత్రి వేడుకల అనంతరం పదవరోజు నిమజ్జనం చేయాలని, ఈ క్రమంలో ఈసారి శుక్రవారం అంటే ఈనెల 9న వినాయక విగ్రహాలను చెరువులు, జలాశయాల్లో నిమజ్జనం చేయవచ్చన్నారు. ద్వాపర యుగం నుండి ఇప్పటి వరకు కూడా ఇదే పద్ధతి పాటిస్తున్నారన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఉపాధ్యాయులను సన్మానించిన ప్రజాప్రతినిధులు

*కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 20 మంది ఉపాధ్యాయులను ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్



రెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈమేరకు మండల కేంద్రంలో మంగళ వారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ప్రశంసాపత్రాలు అందజేసారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పోటీ తత్వంతో పని చేయాలని, తద్వారా తగిన గుర్తింపు తెచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రోజారాణి, నోడల్ హెచ్‌ఎం జగన్మోహన్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శాంతకుమారి, విజయసుశీల, యాదగిరి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్, వెంకట్రామనర్సయ్య, హుస్సేన్, సోమనర్సయ్య, నర్సింహరాజు పాల్గొన్నారు.

## ఏది ఏమైనా తగ్గేదేలే

### వీఆర్ఎల ప్రతిజ్ఞ

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించేంత వరకు తమ ఆందోళన విరమించేది లేదని, ఎవరుకూడా మనస్థాపానికి గురి కాకుండా పోరాటం ఇలాగే కొనసాగిస్తామని మండలానికి చెందిన విఆర్‌ఏలు ప్రతిజ్ఞ చేసారు. విఆర్‌ఎల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా గూడూరు మండలంలోని విఆర్‌ఏలు కూడా స్థానిక తహసిల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో నిర్వహిస్తున్న రిలేదీక్షలు మంగళవారం నాటికి 44వ రోజుకు చేరు కున్నాయి. ఈ సందర్భంగా విఆర్‌ఎల జెఏసి జిల్లా కోకన్వీనర్ జంకీలాల్ మాట్లాడుతూ 44 రోజులుగా తమ ఆందోళన కొనసాగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి తమ డిమాండ్ల పట్ల స్పందించడం లేదని, ఈమధ్యకాలంలో మనస్థాపానికి గురై రాష్ట్ర వ్యాప్తంగా పలువురు విఆర్‌ఏలు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేసారు. అయినప్పటికీ తాము సమ్మె విరమించేది లేదని, డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. విఆర్‌ఎలతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం మృతుల ఆత్మశాంతి కోసం శిబిరంలో మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల జెఏసి మండలశాఖ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



# ఈవీఎం గోదామును తనిఖీచేసిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
ఈవీఎం గోదాము భద్రతలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం త్రైమాస తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదామును అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ తాళంవేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. సిబ్బందితో తాళం తెరిపించి ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం రిజిష్టర్‌లో సంతకాలు చేశారు. ఈసందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారా లేదా అన్నది పర్యవేక్షించాలన్నారు. ఫైర్‌సామాగ్రిని పరీక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెక్యూరిటి గార్డ్ విధులను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు అనుమతి లేనిదే ఎవరిని అనుమతించరాదన్నారు. కలెక్టర్ వెంట జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కా బతికేట్టు చూడాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**మహదేవపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
నాటిన ప్రతి మొక్క బ్రతికేటట్టుగా చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లాలోని మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ క్రాస్ రోడ్డు నుండి నస్తూర్‌పల్లి దగ్గర వరకు జాతీయ రహదారికి ఇరు పక్కల నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాచర్లను నియమింపజేసి ప్రతి రోజు పశువులు మొక్కలను తినకుండా వాచ్ చేయాలని తెలిపారు. వర్షాకాలం ముగుస్తున్నందున ఎండ తీవ్రతకు మొక్కలు చనిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి శుక్రవారం వాటర్ డే గా పరిగణించి గ్రామ పంచాయతీ ట్యాంకర్‌తో వాచర్ ద్వారా మొక్కలకు నీటిని పట్టించాలన్నారు. నాటిన ప్రతి మొక్క నిటారుగా పెరిగేందుకు గాను సపోర్ట్‌గా కర్ర తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. నాటిన మొక్క చుట్టూ నీరు నిలుచుటకు వీలుగా వాచర్ ద్వారా సాసర్ ఫర్మేషన్ చేపించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ, మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఒ ప్రసాద్, ఏపిఓ రమేష్, జూనియర్ ఇంజనీర్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక తదితరులు ఉన్నారు.



# మావోయిస్టులకు చేయూతనివ్వొద్దు...

### ప్రతి గ్రామంలో నిఘా ఉధృతం
### ఆశ్రయం కల్పించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు
### కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు
### కాటారం సర్కిల్ పరిధిలో విస్తృత తనిఖీలు

**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
మావోయిస్టులు చేయూతనిచ్చి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి శివారులో గల పల్లె ప్రకృతి వనం సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈతనిఖీల్లో భాగంగా అక్రమ మార్గం గుండా సరఫరా చేస్తున్న 20 లీటర్ల గుడుంబాను పట్టుకొని ఎక్సైజ్ శాఖకు అప్పగించారు. అదేవిధంగా వచ్చి పోయే ఏఒక్క వాహనాన్ని మినహా ఇంచకుండా క్షుణ్ణంగా వాహన తనిఖీలు చేపట్టి అనుమానితులను ప్రశ్నించి వివరాలు సేకరించి వదిలేశారు. వాహనాల్లో ప్రయాణిస్తున్న వారి వివరాలను సేకరించి ఆరా తీశారు. కాటారం పోలీస్ సర్కిల్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు మండలాల్లో పోలీసులు ఎప్పటికప్పుడూ సోదాలు, తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.అనంతరం సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ..అడవుల్లో ఉండే మావోయిస్టులకు సహకరించి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మావోయిస్టు సిద్ధాంతాలతో ప్రజలకు ఇది వరకు చేసిందేమి లేదని అన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి తమ జీవితాలను గడుపాలని అన్నారు. అనుమానిత గ్రామాల్లో మావోయిస్టుల కదలికల నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎవ్వరూ కూడా మావోయిస్టులకు, అనుమానస్పద వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దన్నారు. యువత మావోయిస్టుల భావజ్వాలాలకు ఆకర్షితులై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. కన్నవారి కలలను తీర్చేందుకు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా పేరు తెచ్చుకోవాలన్నారు. మావోయిస్టుల కదలికల పట్ల సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అదేవిధంగా వారికి తగిన పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈతనిఖీల్లో కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.





# నులి పురుగుల నివారణ చర్యలు చేపట్టాలి

### డిప్యూటి డిఎంహెచ్‌వో గుండాల మురళీధర్

**తొర్రూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**
నులి పురుగుల నివారణ చర్యలు చేపట్టాలని డిప్యూటి డిఎంహెచ్‌వో గుండాల మురళీధర్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో ఇందిర, మల్లేష్, వైద్యులు నిరాజ్, రేణుక, విజయ్, అజయ్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**
గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, ఏటిగడ్డ తండ ప్రాంతంలోని మున్నేరు వాగు ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గణేష్ విగ్రహాలతో నిమజ్జన ప్రాంతానికి వచ్చే వాహనాలు మరల తిరిగి వెళ్లే మార్గాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నిమజ్జన ఏర్పాట్లలో లైటింగ్‌తో పాటు, క్రేన్‌లు, భారీగేట్లు, పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, శిక్షణా కలెక్టర్ పరమర్ పింకేశ్వర్ కుమార్ లలిత్ కుమార్, కమీషనర్ ప్రసన్నరాణి, ఆర్డీవో కొమురయ్య, తహశీల్దార్ నాగభవాని, ఇరిగేషన్ అధికారి ప్రసన్న కుమార్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సదరన్ శిభిరాలను దివ్యాంగులు సద్వినియాగం చేసుకోవాలి..

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
### మహదేవపూర్‌లో సదరన్ శిభిరాన్ని సందర్శించిన కలెక్టర్

**మహదేవపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
సదరన్ శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మహదేవపూర్, పలిమెల, కాటారం, మహాముత్తారం మరియు మల్హార్ రావు మండలాలల్లోని దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వీల్ ఛైర్స్, వినికిడి యంత్రములు, కాలపర్స్, కృత్రిమ కాళ్లు, చేతులు అందజేయడానికి శిభిరంను ఎలక్ట్రానిక్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, అలీం కో సంస్థ నిపుణుల సహకారంతో ఏర్పాటు చేశారు. పరికరాల కొరకు అర్హులైన వారికి రిజిస్ట్రేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల దివ్యాంగులకు సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హాజరై మాట్లాడారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. ఇంకా దివ్యాంగులు ఎవరైనా ఉంటే అక్టోబర్ నుండి సదరన్ క్యాంపు నిర్వహించి అర్హులకు సిర్టఫికెట్లు అందజేయడంతో పాటు ఆసరా ఫెన్షన్‌లు ఇప్పించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులను దృష్టిలో పెట్టుకొని జిల్లా కేంద్రంలో 300ల గజముల స్థలంలో మీటింగ్ హాల్‌లో నిర్మించుటకు 22లక్షల రూపాయాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉపాధి పథకం కింద కూడా దివ్యాంగులకు గతంలో కంటే ఎక్కువ పని దినాల పని కల్పించినట్లు ఇంకను కూడా దివ్యాంగులకు గతంలో కంటే ఎక్కువ పనిదినాల పని కల్పించినట్లు ఇంకను దివ్యాంగులకు పని కల్పించుటకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వచ్చే అవకాశము ఉన్నందున మండలంనకు 6 ఫాగింగ్ మిషన్‌లు మంజూరు చేసినట్లు తెలిపారు. బొమ్మాపూర్, కుదురుపల్లి గ్రామ పంచాయతీల సర్పంచ్, కార్యదర్శులకు కలెక్టర్ చేతుల మీదుగా ఫాగింగ్ మిషన్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, జడ్పీటీసీ గుడాల అరుణ, జిల్లా సంక్షేమాధికారి శ్యామూల్, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసీల్దార్ శ్రీనివాస్, సిడిపిఓ ఆర్.రాధిక, సర్పంచ్ శ్రీపతి బాపు, కుదురుపల్లి, బొమ్మాపూర్ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఐదు మండలాలకు చెందిన దివ్యాంగులు హాజరయ్యారు.

